

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 333 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 30, అక్టోబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్






# తాండవిస్తోన్న మొంథా తుఫాను !

కాలం చెల్లిన వాన వదలట్లేదు

అతలాకుతులంలో తెలంగాణ రాష్ట్రం

బీభత్సమైన వర్షపు వరదలు

ప్రధాన ప్రాంతాలు నీటిమట్టంతో దిగ్బంధం

రాత్రంతా ఎడతెరపు లేని వర్షం

చెరువుల మత్తలను తలపిస్తున్న రోడ్ల పైన నీరు

మొంథా తుఫాను ప్రభావంతో తెలంగాణ అంతట భారీ వర్షాలు

రాష్ట్రమంతా శాసనసభ్యులు శ్రమిస్తేనే ప్రజలకు రక్షణ

ముంపు ప్రాంతాలు మునిగిపోతున్నాయి


అధికార బృందాలు ముంపు ప్రాంతాలను అప్రమత్తం చేయండి : డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

తెలంగాణ రాష్ట్రాన్ని మొంథా తుఫాను ముంచి వేస్తుందని డాక్టర్ బరిగెల శివ ఎంతో ఆవేదన వ్యక్తం చేశారు.భారీగా కురుస్తున్న వర్షం తాకిడికి ముంపు ప్రాంతాల ప్రజలు అల్లాడిపోతున్నారని బాధపడ్డారు.గెరువివ్వకుండా కురుస్తున్న భారీ వర్షం వల్ల రైల్వే రాకపోకలతో పాటు ప్రధాన రహదారులలో ప్రయాణ రాకపోకల సౌకర్యాలు పూర్తిగా నిలిచిపోయాయని వాటివల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.భారీగా పారుతున్న వర్షపు నీరు లోతట్టు ప్రాంతాలను అన్నిటిని ఒక్కసారిగా ముంచి వేస్తుందని ముంచి వేయబడుతున్న ప్రాంతాల ప్రజలు ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకొని బ్రతుకుతున్నారని అన్నారు.రికార్డు స్థాయిలో కురుస్తున్న కుండపోత వర్షం ఎంతటి తీవ్రమైన నష్ట ప్రభావాన్ని

- మిగతా 2లో..







డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్





## రఫేల్ యుద్ధ విమానంలో విహరించిన రాష్ట్రపతి

రాష్ట్రపతి ముర్ముతో రఫేల్ రాణి శివాంగీ సింగ్



**న్యూఢిల్లీ,అక్టోబర్29(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బుధవారం రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. హరియాణాలోని అంబాలా వైమానిక స్థావరంలో దేశ ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపది ముర్ము భారత వైమానికి దళానికి చెందిన రఫేల్ యుద్ధ విమానంలో విహరించారు. ముందుగా భద్రతా దళాల నుంచి సైనిక వందనం స్వీకరించారు. ఫ్లైయింగ్ సూట్ ధరించిన రాష్ట్రపతి ప్రస్తుతం రఫేల్ యుద్ధ విమానంలో గగన విహారం చేసారు. ఇందులో యుద్ధ విమాన పైలట్ శివాంగీ

- మిగతా 2లో..


## సిఎం, పిఎం సీటు ఖాళీగా లేదు

తేజస్వీ, రాహుల్‌కు నిరాశ తప్పదు
బీహార్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా

2







## తెలుగు రాష్ట్రాలకు మరో ముప్పు

ఫ్లాష్ ఫ్లడ్ హెచ్చరికలు చేసిన వాతావరణ శాఖ
ప్రజలు వాతావరణ సూచనలు పాటించాలని హెచ్చరిక

## అవసరమైతే తప్ప బయటకు రావద్దు

అధికారులతో సమీక్షించిన పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క

2



## మొంథా ప్రభావంతో తెలంగాణలో వర్షాలు

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు చేయండి
అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిఎం ఆదేశం





**హైదరాబాద్,అక్టోబర్29(జై భీమ్ న్యూస్):**

మొంథా తుపాను తీవ్ర వాయుగుండంగా మారి భారీ వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణలో కూడా దాని ప్రభావం తీవ్రంగా ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తీరం దాటిన తుఫాన్ భద్రాద్రి కొత్తగూడం మీదుగా తెలంగాణలో ప్రవేశించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణలో వాయుగుండం ప్రభావంపై సీఎం అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకొని.. దిశానిర్దేశం చేశారు. పలు చోట్ల కల్లాల్లో ధాన్యం ఆరబోసినందున ఎటువంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు

- మిగతా 2లో..

# తాండవిస్తున్న "మొంథా "తుఫాను

మొదటి పేజీ తరువాయి

తెచ్చి పెడుతుందో ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు అంచనా వేయలేకపోతున్నారన్నారు. ఇంతటి భారీ వర్షం తాకిడికి ప్రజల ప్రాణనాష్టలే కాకుండా ఆర్థిక నష్టం ప్రభుత్వాల ఆస్తి నష్టం పెద్ద ఎత్తున జరుగుతుందన్నారు. హైదరాబాద్ ప్రాంతానికి హైడ్రా రక్షణ సేవలు కల్పిస్తూ ఉండగా మిగతా ప్రధాన జిల్లాలకు హైడ్రా లాంటి సంస్థ సేవలు అవసరమని సంవత్సరం నుండి ప్రజలు మొత్తుకుంటుండగా ప్రభుత్వం పట్టించుకోలేక పోయిందన్నారు. దానితోపాటు హైడ్రాను హైదరాబాద్ కి పరిమితం చేయడంతో హైడ్రా సేవలతో అత్యంత లబ్ధి పొందుతున్న హైదరాబాద్ ముంపు ప్రాంతాల ప్రజలు తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు హైడ్రా సేవలను విస్తరింప చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారన్నారు. భాగ్యనగర రోడ్లన్నీ భారీ వర్షాలతో నీట మునుగుతున్నప్పటికిని హైడ్రా రక్షణపాటులో సరిచేయబడుతున్నాయని అన్నారు. మిగతా జిల్లాలన్నీ వర్షపు వరదలతో రోడ్లన్నీ ముంచి వేయబడి ఎక్కడికక్కడే వర్షపు నీరంతా రోడ్లపై నిలుస్తుందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కరీంనగర్ జిల్లాలో ఖమ్మం జిల్లాలో మహబూబాబాద్ జిల్లాలో యాదాద్రి జిల్లాలో మునిసిపల్ అధికారులు మున్సిపల్ సిబ్బందిభారీ వర్షపు ప్రమాదాన్ని పసిగట్టి రోడ్లపై బీభత్సంగా పారుతున్న వరద నీటి నుండి ప్రజలను రక్షించడానికి లోతట్టు ప్రాంతాలలోని కల్వర్టులు మోరీల దగ్గర నిలబడి సేవలందిస్తుండడం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం వర్షంలో నిలుచుని సేవలు చేస్తుండడం గొప్పతనంగా భావించాలన్నారు. ప్రమాద స్థలాలను పసిగట్టి రోడ్లపై నడుస్తున్న వాహనాలను ప్రయాణికుల రక్షణ కోసం ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ రెడ్ సింబల్స్ తో కూడిన గుర్తులను ఏర్పాటు చేస్తున్నారని అభినందించారు. అదే తరహాలో పోలీసు వ్యవస్థ, పోలీస్ అధికారులు, పోలీస్ సిబ్బంది ముంపు ప్రాంతాలను రక్షించే పనిలో తీవ్రంగా కృషి చేస్తూ భారీ వర్షపు ప్రభావం నుండి ప్రజలను రక్షించే పనిలో నిమగ్నమై ఉన్నారన్నారు. ప్రధాన ప్రాంతాల్లోని గల్లీలన్నీ నీటిమయంతో నిండిపోయి ప్రజలను బయటకు రానిర్వకుండా తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అన్నారు. అత్యధికంగా కురుస్తున్న వర్షాలను చూసి ప్రజలు అల్లాడిపోతున్నారని



వేదనపడ్డారు. ముంపు ప్రాంతాల నుండి ప్రజలను రక్షించాల్సిన బాధ్యత శాసనసభ్యులు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ అధికార యంత్రాంగం అప్రమత్తమైనప్పటికీ వర్షపు ప్రభావం తాకిడి విపరీతంగా పెరిగిపోవడంతో ప్రభుత్వ యంత్రాంగాల సేవలు ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. భారీ నుండి అతి భారీగా కురుస్తున్న వర్షాల వల్ల నష్ట తీవ్రత విపరీతంగా పెరిగిపోతుందని ప్రస్తుతం దానిని ప్రభుత్వం కూడా అంచనా వేయలేకపోతుందన్నారు. భారీ వర్షంతో కమ్ముకొస్తున్న చలి తీవ్రత మంచు తీవ్రత కలుషిత నీటి తీవ్రత ప్రజలను విష జ్వరాల పాలు చేస్తుందని ఆవేదనపడ్డారు. చాలా ప్రాంతాల్లో వర్షపు దాడికి విద్యుత్ సేవలు నిలిపివేయబడ్డాయని చాలా చోట్ల కరెంటు ఇబ్బందులు వచ్చి పడ్డాయని వాటివల్ల నీట మునిగిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలు అందక చీకటి ప్రాంతాల్లో ప్రజలు అల్లాడుతున్నారని గుర్తు చేశారు. ప్రజాప్రతినిధులు వర్షపు బాధితులను తక్షణమే ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఉన్న పాటుగా ఎమ్మెల్యేలు శ్రమ పడితే తప్ప ప్రజలకు మేలు జరిగే ఆస్కారం ఏమాత్రం కనిపించడం లేదన్నారు. తక్షణ చర్యల్లో భాగంగా ప్రజలకు కావలసిన నిత్యవసరాలను ముఖ్యంగా ముంపు ప్రాంతాల్లో ఇరుక్కుపోయిన ప్రజలకు కావలసిన సహాయక చర్యలను అందించి ఉదారతను చాటుకోవాలని పిలుపునిచ్చారు. ప్రధాన జిల్లాలలో వర్షపు ప్రభావం ఇప్పటికీ దంచి కొడుతుందని అన్నారు. భారీగా నష్టపోతున్న ముంపు ప్రాంతాల కోసం తక్షణమే సహాయక చర్యలు చేపడుతూ పునరావస కేంద్రాలను ఏర్పాటు చేస్తూ ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు. అల్లాడుతున్న ప్రజలు సేవలు అందక ఆగమవుతూ అగమ్య గోచరంగా మారిపోయిన ప్రాంతాలలో మునిగిపోతున్నారన్నారు. అత్యధికంగా యాదాద్రి జిల్లా అడ్డగూడూరులో 11.6 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయిందని. వరంగల్ జిల్లా పర్వతగిరి లో 10.5 సెంటీమీటర్ల వర్షం డోర్నకల్ లో 10.4 సెంటీమీటర్ల వర్షం పాలకుర్తిలో 10.4 సెంటీమీటర్ల వర్షం వర్ధన్నపేటలో 10.2 సెంటీమీటర్ల వర్షం సూర్యాపేట జిల్లా నాగారంలో 8.2 సెంటీమీటర్ల వర్షం ఖమ్మం జిల్లా తిరుమలయపాలెంలో 7.6 సెంటీమీటర్ల వర్షం నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడిస్తుందన్నారు. అన్నిటికి మించి ముంపు ప్రాంతాల్లో నిలిచిపోయిన నీటిని తక్షణమే బయటకు పంపించి ప్రజలను ఆదుకోవాలని సూచించారు. ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరుగుతున్న ప్రాంతాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలన్నారు.

# మొంథా ప్రభావంతో తెలంగాణలో వర్షాలు

మొదటి పేజీ తరువాయి

తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో ప్రభావం ఎక్కువగా ఉండటంతో పాటు.. హైదరాబాద్, ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నందున అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. గోల్కొండ, కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లు నిలిచిపోవడం.. పలు రైళ్లను దారి మళ్లించినందున ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మొంథా తుపాను ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు సమన్వయం చేసుకోవాలని... కలెక్టర్లు ఆయా బృందాలకు దిశా నిర్దేశర చేయాలని సూచించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని.. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సహాయక శిబిరాలకు తరలించాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రాణ, ఆస్తి, పశు నష్టం లేకండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్‌లో ప్రజల నుంచి వచ్చే వినతులు, ఫిర్యాదులపై జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది వెంటనే స్పందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని.. నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించా లన్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షించాల న్నారు. వర్షం నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పేర్కొన్నారు. వైద్యారోగ్య శాఖ తగినన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని... అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## అవసరమైతే తప్ప బయటకు రావద్దు

**వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయొద్దు**

**పంటల విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి**

**తుపాను ప్రభావం తగ్గే వరకు ప్రభుత్వ సూచనలు పాటించాలి**

**అధికారులతో సమీక్షించిన పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క**

**హైదరాబాద్, అక్టోబర్29(జై భీమ్ న్యూస్):**

భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క సూచించారు. తుపాను ప్రభావంపై మహబూబాబాద్, ములుగు, అధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పరిస్థితులు సమీక్షిస్తూ అత్యవసర చర్యలకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. పలు రైళ్లు నిలిచిపోయినందున ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు.. ప్రభుత్వ సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. మొంథా తుఫాను నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీతక్క దిశానిర్దేశం చేశారు. తుఫాను పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అత్యావసర చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉన్న మహబూబాబాద్, ములుగు జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో మంత్రి సీతక్క మాట్లాడారు. తుఫాను కారణంగా అధికారులు చేపట్టిన చర్యలపై మంత్రి సీతక్క తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు. చలిగాలులు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, స్వీయ నియంత్రణ పాటించాలని సూచించారు. రైతులు పంటల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మార్గనిర్దేశర చేశారు. పశువుల కాపరులు తమ పశు వులని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. ప్రజలు వాగులు, చెరువులు దాటే ప్రయత్నం చేయొద్దని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. పలు చోట్ల రైళ్లు నిలిచిపోయినట్లు సమాచారం అందుతున్న క్రమంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు ఆహారం, తాగునీరు వంటి అవసరాలు వెంటనే అందించాలని ఆదేశించారు. తుఫాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని మంత్రి సీతక్క సూచించారు.

## తుఫాన్‌లకు ముందే పేర్ల జాబితా సిద్ధం

**మొంథా పేరును సూచించిన థాయిలాండ్**

**అమరావతి, అక్టోబర్29(జై భీమ్ న్యూస్) :**

మొంథా.. తుఫాను కారణంగా ఏపీ అతలాకుతలం అవుతోంది. ఇప్పటికే తీరం దాటిన తుఫాను క్రమంగా బలహీనపడుతోంది. తాజా తుఫానుకు థాయ్‌లాండ్ దేశం మొంథా అనే పేరును నిర్ణయించింది. మొంథా అంటే సుందరమైన లేదా సువాసనలు వెదజల్లే పువ్వు అని అర్థం. హిందూ మహాసముద్రం ఉత్తర భాగంలో జనించే తుఫాన్లకు మొత్తం 13 దేశాలు పేర్లు పెడుతుంటాయి. ఇందుకోసం ముందస్తుగానే పేర్లతో కూడిన జాబితాను రెడీ చేశాయి. తుఫాన్లు, వాటి ప్రభావాలు, జరిగిన నష్టం తదితర విషయాలను పక్కాగా ముదింపు వేసి, సమాచారం సేకరించి పెట్టుకునేందుకు వీలుగా శాస్త్రవేత్తలు తుఫాన్లకు పేర్లు పెట్టే సంప్రదాయానికి తెరతీశారు. అయితే, తుఫాను తీవ్రతకు, దానికి పెట్టే పేరుకు ఎలాంటి సంబంధం ఉండదు. కేవలం వాటిని ఓ క్రమపద్ధతిలో గుర్తించి, అవసరమైన సమయాల్లో అలర్టులు జారీ చేసేందుకు వీలుగా పేర్లను కేటాయిస్తారు. తుఫాన్లకు పేర్లు నిర్ణయించే పక్రియను భారత వాతావరణ శాఖ పర్యవేక్షిస్తుంది. తుఫాన్లకు పెట్టాల్సిన పేర్లను ఆయా దేశాలు ముందుగానే నిర్ణయిస్తాయి. వీటితో కూడిన జాబితా ఎల్లప్పుడూ రెడీగానే ఉంటుంది. భారత్, పాకిస్థాన్, శ్రీలంక, థాయ్‌లాండ్.. ఇలా హిందూమహా సముద్ర ప్రాంతంలోని 13 దేశాలు ఈ పేర్లను నిర్ణయిస్తాయి. లిస్టులోని పేర్లను క్రమపద్ధతిలో తుఫాన్లకు కేటాయిస్తారు. బంగాళాఖాతం లేదా అరేబియా సముద్రంలో వాయుగుండం మొదలై గాలుల వేగం గంటకు 62 కిలోమీటర్లకు చేరినప్పుడు భారత వాతావరణ శాఖ.. జాబితాలోని తదుపరి పేరును ముందుగా అనుకున్న ప్రకారం కేటాయిస్తుంది. ఆ తరువాత వచ్చే తుఫానుకు లిస్టులోని తరువాతి పేరును ప్రకటిస్తారు. ఇక తుఫాన్ పేర్ల లిస్టు ప్రకారం, ఉత్తర హిందూ మహాసముద్ర ప్రాంతంలో (బంగాళాఖాతం, అరేబియా సముద్రం) భవిష్యత్తులో వచ్చే తుఫానుకు సెన్యార్ అని పేరు పెడతారు. ఈ పేరును యూఏఈ నిర్ణయించింది. ఒకసారి వాడిన పేరును మరోసారి వినియోగించరు. మొంథా తుఫాను బంగాళాఖాతంలో మొదలైంది. తొలుత అల్పపీడనంగా మొదలై, క్రమంగా బలం పుంజుకుని తీవ్ర తుఫానుగా మారింది. ఏపీ తీరంవైపు దూసుకొస్తుందని, 28న తీరాన్ని తాకుతుందని భారత వాతావరణ శాఖ ముందే ప్రకటించింది. ఈ మేరకు ఎప్పటికప్పుడు ప్రమాద తీవ్రతను బట్టి హెచ్చరికలను జారీ చేసింది.

# సిఎం, పిఎం సీటు ఖాళీగా లేదు

**తేజస్వీ, రాహుల్‌కు నిరాశ తప్పదు**

**బీహార్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా**

**పట్నా, అక్టోబర్29(జై భీమ్ న్యూస్):**

బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తోన్న నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఎన్డీయే, ఆర్జేడీ నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్ అధికారాన్ని చేజిక్కించు కోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. విపక్ష కూటమి సీఎం అభ్యర్థి తేజస్వీయాదవ్ అని ఇప్పటికే ప్రకటన రాగా.. ఎన్డీయే ముఖ్యమంత్రి అభ్యర్థిపై మాత్రం స్పష్టత లేదు. దానిపైనే విపక్షాలు ప్రశ్నలు సంధిస్తున్నాయి. దాంతో తాము నీతీశ్ నాయకత్వంలో బిహార్ ఎన్నికలకు వెళ్తామని ఇటీవల మోదీ ప్రకటించారు. ఆయనే సీఎంగా కొనసాగుతారని తాజాగా అమిత్ షా స్పష్టంచేయడంతో ఎన్డీయే సీఎం అభ్యర్థి ఎవరన్న అంశంపై ఉన్న సందిగ్ధత వీడిపోయింది. ఈ క్రమంలో రాజకీయాల్లో ఏ సీటూ ఖాళీగా లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. నీతీశ్ కుమార్ బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, కేంద్రంలో నరేంద్రమోదీ ప్రధానిగా ఉంటారని వ్యాఖ్యానించారు. బిహార్‌లో దర్భంగాలో బుధవారం జరిగిన ర్యాలీలో అమిత్ షా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, ఆర్జేడీపై ఆయన వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ తన కుమారుడు తేజస్వీయాదవ్‌ను ముఖ్యమంత్రిని చేయాలను కుంటున్నారని, కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ తన కుమారుడు రాహుల్ గాంధీని పీఎంను చేయాలనుకుంటున్నారని అమిత్ షా విమర్శించారు. కానీ ఆ రెండు స్థానాలు ఖాళీగా లేవంటూ మహాగఠ్‌బంధన్ పార్టీలను ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ఇచ్చి.. రాష్ట్ర ప్రతిష్ఠను పెంచారని ఈ ఎన్నికల ప్రచారం సందర్భంగా అమిత్‌షా వ్యాఖ్యానించారు. అలాగే పహల్గాం దాడి గురించి ప్రస్తావించారు. ఆ ఉగ్రదాడి జరిగిన వెంటనే మోదీ ఆపరేషన్ సిందూర్‌కు ఆదేశాలు ఇచ్చారని గుర్తుచేశారు.

# తెలుగు రాష్ట్రాలకు మరో ముప్పు

**ఫ్లాష్ ఫ్లడ్ హెచ్చరికలు చేసిన వాతావరణ శాఖ**

**ప్రజలు వాతావరణ సూచనలు పాటించాలని హెచ్చరిక**

**హైదరాబాద్ ,అక్టోబర్29(జై భీమ్ న్యూస్):**

తెలుగు రాష్ట్రాలకు మరో ముప్పు పొంచి ఉంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఫ్లాష్ ఫ్లడ్ వచ్చే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖహెచ్చరికలు జారీ చేసింది. ఏపీ, తెలంగాణతో పాటు మహారాష్ట్ర, విదర్భా ప్రాంతాలకు తక్షణ వరద ముప్పు పొంచి ఉందని ఐఎండీ ప్రకటించింది. రాబోయే కొన్ని గంటల్లో ఏపీ, తెలంగాణ, విదర్భా, మరాఠవాడాలో తీవ్ర వర్షపాతం వల్ల వరద వచ్చే ఛాన్స్ ఉందనిపేర్కొంది. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచే అవకాశం ఉందని, వరద ప్రభావంతో రహదారులపై నీరు వచ్చి చేరవచ్చని వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీర ప్రాంతమైన యానంతో పాటు గుంటూరు, ప్రకాశం జిల్లాలకు ఈ ముప్పు పొంచి ఉంది. తెలంగాణ రాష్ట్రంలో ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కరీంనగర్, సిద్దిపేట, వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగాం, యాదాద్రి భువనగిరి, మహబూబాబాద్, మెదక్, మేడ్చల్-మల్కాజ్గిరి, పెద్దపల్లి జిల్లాలకు ఈప్రమాదం పొంచివుంది. మరాఠవాడా సమీప ప్రాంతాలలైన నాందేడ్, హింగోలి, పర్భణీ. విదర్భా ప్రాంతం కూడా ఫ్లాష్‌ఫ్లడ్ హెచ్చరికలో ఉన్నాయి. బుల్దానా, అకొలా, అమరావతి, వార్ధా, యవత్మాల్, నాగ్పూర్ జిల్లాలకు ఎ÷లాష్ ఫ్లడ్ హెచ్చికలు జారీ అయ్యాయి. వరద ప్రభావిత ప్రాంతాలకు వెళ్లొదని.. వాగులు, కాల్వలు, చెరువుల దగ్గర తిరగవద్దని ఐఎండీ హెచ్చరించింది. ప్రయాణం ముందు వాతావరణ సమాచారం తెలుసుకోవాలని సూచించింది. రైతులు పంటలు, పశువులను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని.. స్థానిక అధికారులు అత్యవసర సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని వాతావరణ శాఖ సూచించింది. అత్యవసర పరిస్థితుల్లో ఆయా జిల్లాల డిజాస్టర్ కంట్రోల్ రూమ్, స్థానిక సహాయ కేంద్రానికి సమాచారం ఇవ్వాలని సూచనలు చేసింది. ఐఎండీ, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ నుంచి జారీ అయ్యే తాజా సమాచారం తప్పకుండా పాటించాలని భారత వాతవారణ శాఖ పేర్కొంది.

# రఫేల్ యుద్ధ విమానంలో విహరించిన రాష్ట్రపతి

మొదటి పేజీ తరువాయి



సింగ్‌తో దిగిన ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఆమెని బంధించినట్లు పాక్ ప్రచారం చేయడంతో సింగ్ పేరు అప్పట్లో మార్మోగింది. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో దాయాది పాకిస్థాన్ సోషల్ మీడియాలో విపరీతంగా అసత్య ప్రచారం చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే భారత్‌కు చెందిన రఫేల్ సహా పలు యుద్ధ విమానాలను నేలకూల్చామని, ఓ మహిళా పైలట్‌ను బంధించామని పాక్ అబద్ధాలు ప్రచారం చేసింది. ఈ ప్రచారాన్ని భారత్ అప్పట్లోనే ఖండించింది. దీంతో నాడు శివాంగీ సింగ్ పేరు నెట్టింట తెగ వైరల్‌గా మారింది. ఇప్పుడు ఆమెతో రాష్ట్రపతి ముర్ము ఫొటో దిగడంతో శివాంగీ మరోసారి వార్తల్లో నిలిచారు. ఆమె కోసం నెటిజన్లు శోధిస్తున్నారు. సింగ్ స్వస్థలం వారణాసి. అక్కడే పాఠశాల విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆమె.. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం లో డిగ్రీ పట్టా అందుకున్నారు. ఈ క్రమంలోనే ఎన్‌సీసీలో చేరారు. ఆపై 2016లో ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో శిక్షణ తీసుకున్నారు. చిన్నతనం నుంచీ పక్షిలా ఆకాశంలో ఎగరాలని కలలు కన్న ఆమె.. ఎప్పటికైనా పైలట్ అవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మొదటి దశ యుద్ధ విమాన పైలట్లుగా నియమితులైన మోహనా సింగ్, భావనా కాంత్, అవనీ చతుర్వేది స్ఫూర్తితో పైలట్‌గా శిక్షణ తీసుకున్నారు. 2017లో రెండో దశ యుద్ధ విమాన పైలట్లలో ఒకరిగా ఎంపికైన శివాంగీ.. మిగ్-21 బైసన్ యుద్ధ విమానాలు నడపడంలో ప్రావీణ్యం సాధించారు. మిగ్ ఫైటర్ జెట్లు నడిపిన అనుభవంతోనే 2020లో దేశంలోనే అత్యాధునిక రఫేల్ యుద్ధ విమానాన్ని నడిపే అవకాశం దక్కించుకున్నారు. అప్పటి నుంచి అంబాలా ఎయిర్‌బేస్‌లోని 'గోల్డెన్ యారోస్' స్క్వాడ్రన్ బృందంలో భాగంగా విధులు నిర్వర్తిస్తున్నారు. 2022లో జరిగిన గణతంత్ర వేడుకల్లో 'భవిష్యత్తు కోసం భారత వైమానిక దళం రూపాంతరం చెందుతోంది' అనే థీమ్‌తో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ శకటాన్ని ప్రదర్శించింది. ఈ శకటంలో రఫేల్ ÷టైర్ జెట్ యుద్ధ విమానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ శకటంపై శివాంగి సింగ్ సెల్యూట్ చేస్తూ కనిపించారు. గణతంత్ర వేడుకల పరేడ్‌లో పాల్గొన్న రెండో పైలట్‌గా ఘనత సాధించారు. ఆ సమయంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త ఆనంద్ మహీంద్రా 'రఫేల్ రాణి' అంటూ చేసిన పోస్ట్ ఆకట్టుకుంది.

## ఇద్దరు పిల్లలకు ఉరేసి తల్లి ఆత్మహత్య

**బెంగళూరు, అక్టోబర్29(జై భీమ్ న్యూస్):**

కర్నాటకలోని కొప్పళ జిల్లాలో ఇద్దరు పిల్లలను హతమార్చి తల్లి ఆత్మహత్యకు పాల్పడింది. కుకనూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో బెణకల్ గ్రామంలో లక్ష్మి భజంత్రి (30), పిల్లలు రమేశ్ (3), జానవి(2)లను హతమార్చి తర్వాత ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ సమస్యలు కారణమై ఉంటాయని భావించారు. అయితే మృతురాలు లక్ష్మి తల్లి బసవ్వ ఆరోపణలతో కొత్త అంశం వెలుగులోకి వచ్చింది. అదే గ్రామానికి చెందిన బీరప్ప అనే వ్యక్తితో లక్ష్మికి వివాహేతరసంబంధం ఏర్పడిందని, అతడి ఒత్తిడిని తట్టుకోలేక కొన్ని నెలలకాలంగా ఇబ్బంది పడుతున్నట్టు ఆరోపించారు. భర్త పిల్లలను వదిలిపెట్టి వచ్చేయాలని, ఇద్దరం కలసి కాపురం చేద్దామని బీరప్ప వేధించాడని అదే మానసికంగా ఇబ్బంది కలిగి లక్ష్మి ఆత్మహత్యకు పాల్పడినట్టు పేర్కొన్నారు. తొలుత ఇద్దరి పిల్లలను ఉరి వేసి హతమార్చిన తర్వాత లక్ష్మి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. జిల్లా ఎస్పీ డాక్టర్ రామ్ ఎల్ అరసిద్ధి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

# వర్షాల దృష్ట్యా ప్రజలు, రైతులు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
**తుపాను ప్రభావంతో రైతులు నష్టపోకుండా చూడాలి**
**భారీ వర్షాల దృష్ట్యా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సెలవు ప్రకటించిన కలెక్టర్**
**అత్యవసర సహాయార్థం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నంబర్ 1800 425 3424**
**జిడబ్ల్యూ ఎంసీ లో 1800 425 1980, 9701999676 నెంబర్ల ఏర్పాటు**
**టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా, మండల స్థాయి అధికారులను అప్రమత్తం చేసిన కలెక్టర్**

వరంగల్, 29 అక్టోబర్(జై భీమ్ న్యూస్)

వాతావరన శాఖ జిల్లా కు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో... క్షేత్ర స్థాయి లో అధికారులు అప్రమత్తం గా ఉంటూ రైతులకు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ నుండి కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదనవు కలెక్టర్, జిల్లా, మండల స్థాయి అధికారులు, తహసిల్దార్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలోని అన్ని మండలాల్లో పరిస్థితులను సమీక్షించి సమర్థవంతంగా నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల... రైతులకు నష్టం వాటిల్లకుండా వ్యవసాయ, మార్కెటింగ్, రెవిన్యూ, డి ఆర్డీ ఓ సంబందిత శాఖల అధికారులు సమన్వయంతో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షాల కారణంగా అత్యవసర సహాయార్థం ప్రజల కొరకు వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ 1800 425 3424 టోల్ ఫ్రీ నెంబర్ కు9154252936 మొబైల్ నంబర్ కు అదేవిధంగా వరంగల్ పట్టణానికి సంబంధించి జిడబ్ల్యూ ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ 1800 425 1980 టోల్ ఫ్రీ నెంబర్ కు 9701999676 నెంబర్లకు సంప్రదించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా జిల్లా మండల అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ముఖ్యంగా తాసిల్దారులు, ఆశా వర్కర్లు, అంగన్వాడి వర్కర్లు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో తిరుగుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. తహసిల్దార్లు, ఎంపీడీవోలు తమ మండల పరిధిలోని లు గ్రామాలు జల మాయమయ్యే ప్రాంతాల్లో ఎటువంటి ఆటంకాలు కలగకుండా పర్యవేక్షిస్తూ తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ఉధృతంగా ప్రవహించే వాగుల వద్ద సంకేత బోర్డులు పెట్టాలన్నారు. అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలందించాలని కోరారు. వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయ్యే అవకాశం ఉంటుందని, కావున రోడ్డు రవాణా విద్యుత్ సరఫరాలో అంతారం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా రెవెన్యూ, విద్యుత్, రోడ్ల భవనాల శాఖ అధికారులు సమన్వయంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు. వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య శాఖ చర్యలు చేపట్టాలని, మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ, పంచాయితీ శాఖల ద్వారా గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేస్తూ ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేపట్టాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు వారి వారి పరిధిలోని చెరువులను నిత్యం పర్యవేక్షిస్తూ ఏదైనా అత్యవసర మరమ్మతులు ఉన్నచో యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా అధికారులు కార్యస్థానంలో ఉంటూ 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. పారిశుద్ధ్య ఆరోగ్య సమస్యల పరంగా అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ ముంపు సమస్యలపై శ్రద్ధ వహించాలన్నారు. ఏమైనా అత్యవసర పరిస్థితులు ఉంటే తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి, వైద్య ఆరోగ్య, ఇరిగేషన్, పంచాయతీ , అగ్నిమాపక ,బల్దియా, కుడా, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు తహసిల్దారులు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.




## సైకిల్ రైడర్స్‌లో జోష్ నింపిన వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్




వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకోని నిర్వహించిన సైకిల్ ర్యాలీలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తో పాటు, యువత, విద్యార్థులు, చిన్నారులు, వృద్దులు,పోలీసులు ఉత్సహంగా పాల్గోన్నారు. ఈ ర్యాలీలో వరంగల్ పోలీస్ కమిషనర్‌తో పాటు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ తో పాటు చాహాత్ బాజ్ పాయి, ఎన్.డి.పి సి.ఎల్ సి యం డి వరుణ్ రెడ్డి, ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ పాల్గొన్న ఈ ర్యాలీకి అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్ పచ్చా జెండా ఉపి ఈ సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయము నుండి అంబేద్కర్ సెంటర్, ఆదాలత్ సెంటర్, హన్మకొండ కలెక్టర్ కార్యాలయం నుండి తిరిగి ఇదే మార్గం నుండి నక్కలగుట్ట మీదగా పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్నారు. ఈ ర్యాలీ వరంగల్ పోలీస్ కమిషనర్ సైకిలింగ్ రైడర్స్‌తో కల్సి పోలీస్ అమర వీరులకు జోహర్లు నినాదాలు చేస్తు రైడర్స్ ను ఉత్సహపర్చారు. అనంతరం ఈ సైకిల్ ర్యాలీ పాల్గోన్న సైకిల్ రైడర్లకు పోలీస్ అధికారుల చేతుల మీదుగా సర్టిఫికేట్లను ప్రధానం చేసారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి రోజు సైకిలింగ్ చేయడం ద్వారా మరింత ఆరోగ్యంగా వుండటంతో పాటు, రోజంతా ఉత్సహంగా తమ విధుల్లో రాణించవచ్చని, ప్రతి ఒక్కరు సైకిలింగ్ కోసం కొద్ది సమయాన్ని కేటాయించడం ద్వారా ఆరోగ్య సమస్యలు దూరం కావచ్చని, అలాగే పోలీస్ అమరవీరులను స్మరిస్తూ నిర్వహించిన ఈ ర్యాలీలో పాల్గోన్న ప్రతి ఒక్కరికి పోలీస్ అమరవీరుల కుటుంబాలతో పాటు, పోలీసుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ కమిషనర్, ఎన్.డి.పి సి.ఎల్ సి యం డి మాట్లాడుతూ నిత్యం సైకిలింగ్ చేయడం మన ఆరోగ్యాన్ని పరి రక్షించుకోవచ్చని, సైకిలింగ్ చేయడం రోజు వారి అలవాటుగా మార్చుకోవాలని తెలిపారు. ఈ ర్యాలీలో అదనపు డిసిపిలు, శ్రీనివాస్, ప్రభాకర్, బాలస్వామి, ఏ ఎస్పీ శుభం, ఏసిపిలు జితేందర్ రెడ్డి, నర్సింహా రావు, అనంతయ్య, నాగయ్య, సత్యనారాయణ, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఏ.జే పెడల్స్ యాజమాన్యం, ట్రైసిటి సైకిల్ రైడర్స్, పబ్లిక్ గార్డెన్స్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, నిట్ కళాశాల విద్యార్థులతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

## తానెక్కడున్న ధ్యాసంతా పశ్చిమ ప్రజల వైపే

**మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అప్రమత్తంగా ఉండాలని పిలుపు**
**ఫోన్ ద్వారా అధికారులకు పలు సూచనలు చేసిన ఎమ్మెల్యేలు**



జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)

కాంగ్రెస్ పార్టీ శ్రేణులను అధికారులకు,ప్రజలకు సహాయక చర్యలు అందేలా చూడాలని ఆదేశించారు.మొంథా తుఫాన్ ప్రభావం తెలంగాణ పలు జిల్లాలను ప్రభావితం చేస్తున్న క్రమంలో, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు, గాలులు, వాతావరణ మార్పులు నమోదవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రజలు జాగ్రత్తగా ఉండటం అత్యంత అవసరం. అత్యవసరమైన పనులు తప్ప బయటకు వెళ్లకుండా ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది అందరూ ఎప్పటికప్పుడు పరిస్థితులను గమనించి, అవసరమైన చోట సహాయక చర్యలు తీసుకునేలా తగు ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే నాయిని సూచించారు.చలికాలం ప్రారంభమవుతున్న ఈ సమయంలో వాతావరణంలో మార్పులు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో పిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. నీటి నిల్వల దగ్గర, విద్యుత్ తీగల దగ్గర, పాత చెట్ల సమీపంలో వెళ్లకూడదు. అవసరమైతే స్థానిక అధికారులను సంప్రదించాలి అని ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి తెలిపారు. అత్యవసర ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కూడా సహాయం చేయాలని పిలుపునిచ్చారు.

## మున్నేరు వాగును పరిశీలించిన కలెక్టర్

ఖమ్మం,అక్టోబర్29(జై భీమ్ న్యూస్):

జిల్లాలో కాల్వ ఒడ్డు బ్రిడ్జి వద్ద మున్నేరు వరద ప్రవాహాన్ని కలెక్టర్ అనుదీప్ బుధవారం పరిశీలించారు. మున్నేరులో వరద ప్రవాహం 15 అడుగులకు చేరడంతో పునరావాస కేంద్రాల ఏర్పాట్లకు చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అత్యవసర సమయాల్లో కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1077 ను సంప్రదించాలని సూచించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో బుధ,గురు వారాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. దీనికితోడు పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది.

## జనజీవనానికి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలి

**రెవెన్యూ యంత్రాంగాన్ని ఆదేశించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



File Photo

జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)

భారీ వర్షాల వల్ల జనజీవనానికి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఎలాంటి ఆస్తి నష్టం, ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాగల 24 గంటల్లో అదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, సిద్దిపేట, ఉమ్మడి వరంగల్, యాదాద్రి భువనగిరి, మెదక్, మేడ్చల్, పెద్దపల్లి జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రెవెన్యూ యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. తుఫాన్ వల్ల తెలంగాణ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలపై బుధవారం నాడు రెవెన్యూ విపత్తుల నిర్వహణ అధికారులతో మంత్రి సమీక్షించారు. భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో పరిస్థితి గురించి మంత్రి ఆరా తీశారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ సంబంధిత చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్తు, పంచాయతీ రాజ్, ఆర్%ఉ%బి తదితర విభాగాలతో రెవెన్యూ యంత్రాంగం సమన్వయం చేసుకోవాలని సూచించారు.వాగులు, కాల్వలు, చెరువుల దగ్గర పోలీసులతో పర్యవేక్షించాలని, స్థానిక అధికారులు అత్యవసర సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రాణనష్టం లేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని మంత్రి పొంగులేటి సూచించారు.

## మొంథా తుపాన్ తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హసన్‌పర్తి పోలీస్ సూచన

హసన్‌పర్తి, అక్టోబర్ 29 (జై భీమ్ న్యూస్)



మొంథా తుపాన్ ప్రభావంతో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ చేరాలు విజ్ఞప్తి చేశారు. ఇన్స్పెక్టర్ చేరాలు మాట్లాడుతూ – ఇప్పటికే గ్రామ పరిసర ప్రాంతాల్లో చెరువులు, కుంటలు నిండుకుండాలా ఉన్నాయని, చెరువులు మత్తడి పోసే అవకాశం ఉన్నందున ప్రజలు వాటి సమీప ప్రాంతాలకు వెళ్లరాదని” సూచించారు. వాగులు, వంకలు పొంగే పరిస్థితులు ఉన్నందున వాటిని దాటే ప్రయత్నం చేయకుండా జాగ్రత్తగా ఉండాలని ఆయన హెచ్చరించారు. అలాగే రోడ్లపై ప్రయాణించేటప్పుడు గుంతలను గమనించి, అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రాకూడదని సూచించారు. “మీ రక్షణ మా బాధ్యత. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 100 కి ఫోన్ చేయాలి అని ఇన్స్పెక్టర్ చేరాలు తెలిపారు. పోలీస్ శాఖ ప్రజల భద్రత కోసం నిరంతరం కృషి చేస్తోందని, తుపాన్ సమయంలో ఎవరూ ప్రమాదకర ప్రదేశాలకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికీ విజ్ఞప్తి..

**మొంథా తుఫాన్ తీవ్రస్థాయిలో ఉంటుందనే వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు, ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని సూచించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు**

జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)



నేడు, రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలు తీవ్ర గాలులు వీస్తాయని వాతావరణ శాఖ జారీ చేసిన నేపథ్యంలో ఎక్కడ ఎటువంటి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు... ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థలు సిద్ధంగా ఉండాలని నూచించారు. విద్యుత్,త్రాగునీరు, అంతరాయం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు... రోడ్లు,చెరువులు కాలువ గట్లు కోతకు గురైతే తక్షణం మరమ్మత్తులు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే శిథిలావస్థ ఇళ్ళు,భవనాలలో ఉన్నవారిని అప్రమత్తంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలి సూచించారు. అవసరం అయితే వారిని పునరావస్థ కేంద్రాలు తరలించి అక్కడ అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులు ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు.ప్రజలు కూడా భారీ వర్షాల వలన అప్రమత్తంగా ఉండాలని అవసరం అయితే పోలీసులకు , అధికారులకు సమాచారం అందించాలని కోరారు.ప్రజలు అధికార యంత్రంగానికి సహకరించాలని విజ్ఞప్తి చేసినారు. జాలర్లు చేపల వేటకు వెళ్ళరాదని ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు విజ్ఞప్తి చేశారు...ప్రజలకు ఎదైనా ఇబ్బందులు ఉంటే నా డయల్ యువర్ ఎమ్మెల్యే టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 నెంబర్ కి కాల్ చేస్తే నా వ్యక్తిగత సహాయక సిబ్బంది మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సహాయక చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తారని ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు తెలిపారు.

## నేడు కే.యూ పరిధిలో జరగాల్సిన పరీక్షలు వాయిదా

జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)

భారీ వర్షాల కారణంగా అక్టోబర్ 30వ తేదీ (గురువారం)న జరగవలసిన ఎల్.ఎల్.బి. (మూడు సంవత్సరాల) నాలుగో సెమిస్టర్, ఎల్.ఎల్.బి. (ఐదు సంవత్సరాల) ఎనిమిదో సెమిస్టర్, మరియు బి.టెక్. మొదటి సంవత్సరం ( మొదటి సెమిస్టర్ ) పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు కాకతీయ విశ్వవిద్యాలయం ప్రకటించింది. ఈ పరీక్షలకు సంబంధించి కొత్త తేదీలను త్వరలో ప్రకటిస్తామని విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఒక ప్రకటనలో తెలిపారు. మిగిలిన అన్ని పరీక్షలు యథావిధిగా షెడ్యూల్ ప్రకారం నిర్వహించబడతాయని ఆయన స్పష్టం చేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# భారీ వర్షాల నేపథ్యంలో హనుమకొండ కలెక్టరేట్‌లో అత్యవసర కంట్రోల్ రూమ్ ఏర్పాటు

## జిల్లా ప్రజలకు 24/7 సేవలు అందుబాటులో కలెక్టర్ స్నేహ శబరీష్

**హన్మకొండ, అక్టోబర్ 29 (జై భీమ్ న్యూస్)**

మొంథా తుఫాన్ ప్రభావంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో అత్యవసర సేవల కోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తక్కువ ఎత్తు ప్రాంతాలు, చెరువులు, వాగులు పొంగే పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని, ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల తీవ్రత దృష్ట్యా ప్రజలకు వేగవంతమైన సహాయాన్ని అందించేందుకు జిల్లా కలెక్టరేట్‌లో 24 గంటలు పనిచేసే కంట్రోల్ రూమ్ నంబర్ 7981975495, అలాగే టోల్ ఫ్రీ నంబర్ 1800-425-1115 ను అందుబాటులో ఉంచినట్లు కలెక్టర్ వివరించారు. ఈ కంట్రోల్ రూమ్ ద్వారా ప్రజలు తక్షణమే తమ ప్రాంతంలో ఎదురయ్యే అత్యవసర పరిస్థితులు, వరదలతో సంబంధిత సమస్యలు, ప్రమాదాలు, రోడ్డు అడ్డంకులు, విద్యుత్ నిలిపివేత వంటి విషయాలను అధికారులు నేరుగా తెలియజేయవచ్చని ఆమె తెలిపారు. జిల్లాలోని అన్ని తహసీల్దార్లు, మండల అధికారులు, రెవెన్యూ, పోలీసు, మున్సిపల్, పంచాయతీ, వైద్య, విద్యుత్ మరియు ఆర్‌డబ్ల్యూడీ శాఖల అధికారులను పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆమె ఆదేశించారు. వర్షాల కారణంగా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావద్దు. ముఖ్యంగా చెరువులు, వాగులు, తక్కువ ఎత్తు ప్రాంతాల్లోకి వెళ్లరాదు. మత్తడి నీటిలో వాహనాలు నడపకండి. ఇళ్లలో సురక్షితంగా ఉండండి. విద్యుత్ లైన్లకు దూరంగా ఉండండి అని కలెక్టర్ సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ఏదైనా సమస్య తలెత్తినప్పుడు జిల్లా కంట్రోల్ రూమ్‌ను వెంటనే సంప్రదించాలని, అధికారులు ప్రజల సేవ కోసం 24 గంటలు సిద్ధంగా ఉంటారని ఆమె హామీ ఇచ్చారు. ప్రజల సహకారంతో జిల్లా వర్షాల దెబ్బకు ఎలాంటి నష్టం లేకుండా దాటిపోవాలని కలెక్టర్ స్నేహ శబరీష్ ఆశాభావం వ్యక్తం చేశారు.



## నేడు (30వ తేదీన) విద్య సంస్థలకు సెలవు: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**జై భీమ్ న్యూస్ ( వరంగల్ ).**

మొంథా తుఫాను కారణంగా జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపద్యంలో అన్ని యాజమాన్యాల పాఠశాలలకు నేడు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలకు సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటనలో తెలిపారు. ఈ అత్యవసర సమాచారాన్ని తమ పరిధిలోని విద్యా సంస్థల విద్యార్థులకు, పేరెంట్స్ కు తెలియజేసి తగిన చర్యలు తీసుకోగలరని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లాలో భారీ వర్షాల పరిస్థితిపై అధికారులతో కలెక్టర్ స్నేహ శబరీష్ సమీక్ష**

**నేడు జిల్లాలోని విద్యాసంస్థలకు సెలవు**

**జై భీమ్ న్యూస్ (హనుమకొండ) :**

భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పరిస్థితిపై జిల్లా అధికారులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలో వరద పరిస్థితులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మొంథా తుఫాను కారణంగా భారీ వర్షాలు ఉన్నందున అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ జిల్లాలోని వర్ష ప్రభావం స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. భారీ వర్షాల పరిస్థితులపై ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రాణ, ఆస్తి నష్టాలు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో వర్ష ప్రభావం, పరిస్థితి గురించి ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. ఎడతెరిపి లేకుండా మరిన్ని రోజులపాటు భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో అధికారులు విధినిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలన్నారు. తుఫాను కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నందున పాఠశాలలు, కళాశాలలకు నేడు సెలవును ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు.

## భారీ వర్షాల కారణంగా ఈరోజు వరంగల్ జిల్లాలోని అన్ని పాఠశాలలకు సెలవు

**ఎస్ఏ-1 పరీక్షలు వాయిదా జిల్లా కలెక్టర్ ఆదేశాలు**

**వరంగల్, అక్టోబర్ 29 (జై భీమ్ న్యూస్)**



జిల్లాలో కురుస్తున్న ఎడతెరిపి లేని భారీ వర్షాల నేపథ్యంలో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని వరంగల్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు ఈరోజు (30-10-2025) జిల్లాలోని అన్ని రకాల (ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ అండ్ అన్ ఎయిడెడ్) పాఠశాలలకు సెలవు ప్రకటించారు. ఈ విషయాన్ని జిల్లా విద్యాధికారి కార్యాలయం అధికారికంగా ప్రకటించింది. వర్షాల తీవ్రత దృష్ట్యా విద్యార్థులు, తల్లిదండ్రులు రవాణా, వాతావరణ సమస్యల నుంచి దూరంగా సురక్షితంగా ఉండేలా నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. నేడు జరగాల్సిన ఎస్ఏ %-%1 (సమ్మటివ్ అసెస్మెంట్ %-% 1) పరీక్షలను కూడా వాయిదా వేసినట్లు డీఈఓ కార్యాలయం ప్రకటించింది. వాయిదా పడిన పరీక్షల కొత్త తేదీలను తరువాత ప్రకటిస్తామని తెలిపారు. అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాల విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు ఈ సమాచారాన్ని వెంటనే తెలియజేయాలని డీఈఓ సూచించారు. జిల్లాలో వర్షాల తీవ్రత కొనసాగుతున్నందున, విద్యార్థుల రక్షణ కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షం తగ్గే వరకు అవసరం లేకుండా బయటకు రాకూడదని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజల ఆరోగ్య భద్రతకు వైద్యశాఖ అప్రమత్తం



**వరంగల్, అక్టోబర్ 29 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు సూచించారు. మంగళవారం ఆయన దుగ్గొండి, నల్లబెల్లి, ఖానాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వెంకటాపురంలోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వ్యాక్సినేషన్ కార్యక్రమాలు, రికార్డులు, ఐఎల్ఆర్ సదుపాయాలు, మందుల నిల్వలను పరిశీలించారు. డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ ఈ అధిక వర్ష కాలంలో వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. గర్భిణీ స్త్రీలను సురక్షితంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేర్పించడంలో నిర్లక్ష్యం వహించకూడదు అని ఆదేశించారు. అలాగే, ప్రజలు వేడి చేసి చల్లార్చిన నీటినే తాగాలి, వేడి ఆహార పదార్థాలు మాత్రమే తీసుకోవాలి, బయటి ఆహారాన్ని నివారించాలి అని సూచించారు. వర్షాల సమయంలో మలేరియా, డెంగ్యూ, చికన్‌గునియా, టైఫాయిడ్, నీళ్ల విరేచనాలు వంటి వ్యాధులు విస్తరించే అవకాశం ఉందని హెచ్చరించారు. ఏవైనా వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బందికి "ఈ సమయంలో ఎటువంటి సెలవులు మంజూరు చేయబడవు. ప్రతి ఒక్కరూ తమ ప్రధాన కేంద్రంలోనే ఉండి ప్రజలకు సేవలు అందించాలి అని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు సమిష్టిగా కృషి చేయాలని ఆయన కోరారు. వర్ష ప్రభావం వల్ల ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా కలెక్టర్ ఆదేశాల మేరకు వెంటనే స్పందించాల్సిందిగా సూచించారు. నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీసీ నాగరాజు సహా వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో పెద్ద అంబర్‌పేట్ ఏఈ ప్రభులాల్

**హైద్రాబాద్, అక్టోబర్ 29 (జై భీమ్ న్యూస్)**

పెద్ద అంబర్‌పేట్ విద్యుత్ శాఖలో లైన్ ఇన్స్పెక్టర్‌గా పనిచేస్తున్న ప్రభులాల్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే ౦ కరెంట్ కనెక్షన్, మీటర్ రీప్లేస్‌మెంట్, బిల్లింగ్ సమస్యల పరిష్కారం కోసం ఒక వ్యక్తి నుండి రూ.6,000 లంచం డిమాండ్ చేసిన ప్రభులాల్‌పై బాధితుడు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఏసీబీ అధికారులు ఉచ్చుపన్ని, బుధవారం ప్రభులాల్‌ను లంచం స్వీకరిస్తున్న సమయంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం అతనిని అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. అవినీతి ఆరోపణలపై పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగుతోందని ఏసీబీ అధికారులు తెలిపారు.






## వర్షాల దృష్ట్యా ప్రజలు, రైతులు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**తుపాను ప్రభావంతో రైతులు నష్టపోకుండా చూడాలి**

**జిల్లా అధికారులను ఆదేశించిన మంత్రి కొండా సురేఖ.**

**జై భీమ్ న్యూస్ (వరంగల్).**



వాతావరణ శాఖ జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ చేసిన నేపథ్యంలో... క్షేత్ర స్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ రైతులు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. బుధవారం మంత్రి వరంగల్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ తో జిల్లా అధికారులతో మంత్రి మాట్లాడుతూ.. తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల... రైతులకు నష్టం వాటిల్లకుండా వ్యవసాయ, మార్కెటింగ్, రెవిన్యూ, డి.ఆర్డీ.ఓ సంబందిత శాఖల అధికారులు సమన్వయంతో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అప్రమత్తంగా ఉంటూ అవసరమైతే లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. పునరావస కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేసి ప్రజలకు తరలించేలా పూర్తి సన్నదతో ఉండాలని అధికారులకు సూచించారు. జిల్లాల్లోని అన్ని చెరువులు నిండి ఉన్నందున, ఆయా లోతట్టు ప్రాంతాల్లో ముందస్తుగా పునరావస కేంద్రాలను సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా జిల్లా మండల అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ముఖ్యంగా తాసిల్దారులు, ఆశా వర్కర్లు, అంగన్వాడి వర్కర్లు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో తిరుగుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. జలమయమయ్యే ప్రాంతాలలో నిర్వాసితులైన ప్రజలకు భోజనం, వృద్ధులకు పండ్లు, పిల్లలకు ఓఆర్ఎస్ పాకెట్లు పంపిణీ చేయాలన్నారు. చెరువులు నిండి వంకలన్నీ ఉధృతంగా ప్రవహించనున్న నేపథ్యంలో తాసిల్దార్లు, ఎంపీడీవోలు తమ మండల పరిధిలోని లు గ్రామాలు జల మాయమయ్యే ప్రాంతాల్లో ఎటువంటి ఆటంకాలు కలగకుండా పర్యవేక్షిస్తూ తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ఉధృతంగా ప్రవహించే వాగుల వద్ద సంకేత బోర్డులు పెట్టాలన్నారు. అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలందించాలని కోరారు. జిల్లాలో ఎక్కడైనా వరద ఉద్ధృతితో రోడ్లు తెగిపోయిన ఉధృతంగా ప్రవహించిన ఆయా ప్రాంతాల్లో ఆ గ్రామ ప్రజలు వెళ్లవద్దని బ్యారికలు ఇతర పరికరాలు ఏర్పాటు చేసి ప్రమాదాల బారిన పడకుండా చూడాలన్నారు. వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయ్యే అవకాశం ఉంటుందని, కావున రోడ్డు రవాణా విద్యుత్ సరఫరా లో అంతారం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా రెవెన్యూ, విద్యుత్, రోడ్ల భవనాల శాఖ అధికారులు సమన్వయంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు చెరువులు కుంటలు లోని నీటిమట్టలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు. మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ, గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు ఎప్పటికప్పుడు చేస్తూ క్లోరినేషన్ చేపట్టాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు వారి వారి పరిధిలోని చెరువులను నిత్యం పర్యవేక్షిస్తూ ఏదైనా అత్యవసర మరమ్మతులు ఉన్నచో యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పారిశుధ్య ఆరోగ్య సమస్యల పరంగా మరింత క్లిష్టమైనవి అని, అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ ముంపు సమస్యలపై శ్రద్ధ వహించాలన్నారు. ఏమైనా అత్యవసర పరిస్థితులను తన దృష్టికి గాని జిల్లా కలెక్టర్ల దృష్టికి గాని తీసుకురావాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. అత్యవసర సహాయం కొరకు ప్రజలు వరంగల్, హన్మకొండ జిల్లా కలెక్టరేట్ 1800 425 3424, 9154225936, 1800 425 1115 గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో 1800 425 1980, 9701999676 , విద్యుత్కు సంబంధించిన సమస్యలను పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో 1800 425 0028 ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లకు సంప్రదించాలని మంత్రి కొండా సురేఖ కోరారు.

## భారీ వర్షాల దృష్ట్యా కమలాపూర్ మండలంలో వైద్య సిబ్బంది అప్రమత్తం

**ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా ఆరోగ్య సమస్యలకు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలి ౦ కమలాపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రం అధికారి నరేష్ విజ్ఞప్తి**

**కమలాపూర్, అక్టోబర్ 29 (జై భీమ్ న్యూస్)**

తీవ్ర వర్షాలు, వాతావరణ మార్పుల దృష్ట్యా కమలాపూర్ మండలంలో ప్రజలకు వైద్య సేవలు నిరంతరాయంగా అందించేందుకు సామాజిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నారు అని అధికార ప్రతినిధులు నరేష్ తెలిపారు. భారీ వర్షాల ప్రభావంతో సీజనల్ వ్యాధులు, జ్వరం, శ్వాస సంబంధిత సమస్యలు, మలిన జలాల వల్ల కలిగే ఇన్ఫెక్షన్లు పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ఆస్థమా, శ్వాస సంబంధిత సమస్యలు ఉన్న రోగులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి అని వైద్యాధికారులు తెలిపారు. ఆరోగ్య సమస్యలు చిన్నవిగా అనిపించినా నిర్లక్ష్యం చేయకూడదు. ఏదైనా ఇబ్బంది కలిగిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించండి. వైద్య సిబ్బంది 24 గంటలు ప్రజల సేవ కోసం సిద్ధంగా ఉన్నారు అని కమలాపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, భద్రత ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం అని, అవసరమైతే వైద్య సిబ్బందిని సంప్రదించి ఉచితంగా సేవలు పొందవచ్చని వారు తెలిపారు.

## అమరవీరుల సంస్మరణలో భాగంగా సైకిల్ ర్యాలీ

**వరంగల్,అక్టోబర్29(జై భీమ్ న్యూస్):**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకోని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్‌తో పాటు చాహత్ బాజ్ పాయి, ఎన్‌డీపీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్ పచ్చా జెండా ఊపి సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయము నుంచి అంబేద్కర్ సెంటర్, ఆదాలత్ సెంటర్, హనుమకొండ కలెక్టర్ కార్యాలయం నుంచి నక్కలగుట్ట మీదుగా పోలీస్ కమిషనరేట్ కార్యాలయానికి చేరుకున్నారు. పోలీస్ కమిషనర్ సైక్లింగ్ రైడర్లతో కలిసి పోలీస్ అమర వీరులకు జోహార్లు అంటూ నినాదాలు చేస్తూ వారిని ఉత్సహరిచారు. అనంతరం ఈ సైకిల్ ర్యాలీలో పాల్గొన్న సైకిల్ రైడర్లకు పోలీసు అధికారులు సర్టిఫికేట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో యువత, విద్యార్థులు, చిన్నారులు, వృద్ధులు, పోలీసులు ఉత్సహంగా పాల్గొన్నారు.

# తుఫాన్‌తో విద్యుత, రవాణాకు తీవ్ర నష్టం

**సత్వర చర్యలతో విద్యుత్ పునరుద్ధరణ**
**అధికారులతో సమీక్షించిన మంత్రి అచ్చన్న**





**అమలాపురం,అక్టోబర్29(జై భీమ్ న్యూస్):**

మొంథా తుపాను తీవ్రత ఊహించినంతగా లేకపోయినప్పటికీ విద్యుత్తు సరఫరా, రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగించిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. బుధవారం అమలాపురం కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షించారు. ఈదురు గాలుల వల్ల కోనసీమ జిల్లావ్యాప్తంగా 300 విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయని, వాటి పునరుద్ధరణ పనులు దాదాపు పూర్తయ్యాయని, ప్రతి ఇంటికి విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తున్నామన్నారు. జిల్లావ్యాప్తంగా 134 కిలోమీటర్ల మేర రహదారులపై నేలకొరిగిన భారీ వృక్షాలను తొలగించి రాకపోకలు పునరుద్ధరించినట్టు చెప్పారు. ఆర్టీసీ బస్సుల రాకపోకలు యథావిధిగా సాగించనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 400 పునరావాస కేంద్రాలు నిర్వహించి 10,150 మందికి ఆశ్రయం కల్పించినట్టు చెప్పారు. వీరిలో కుటుంబానికి రూ.3 వేల చొప్పున, ఒంటరి సభ్యులకు రూ.1000 చొప్పున పరిహారం పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. గత ఐదు రోజులుగా సముద్రంలో చేపల వేటకు వెళ్లకుండా జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు, చేనేత కార్మికులకు కుటుంబానికి 50 కిలోల చొప్పున ఉచితంగా బియ్యం పంపిణీ చేయాలని సీఎం ఆదేశించారని స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా సుమారు 20 వేల ఎకరాల్లో వరి పంట నష్టం జరిగిందని ప్రాథమికంగా అంచనా వేసినట్టు చెప్పారు. సమావేశంలో మొంథా తుపాను సహాయక చర్యల ప్రత్యేక అధికారి వి.విజయరామరాజు, జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, ఎంపీ జి.హరీష్ మాథుర్, ఎస్పీ రాహుల్ మీనా, జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఎమ్మెల్యేలు అయితాబత్తుల ఆనందరావు, నిమ్మకాయల చినరాజప్ప, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మెట్ల రమణబాబు, డీఆర్‌వో కె.మాధవి తదితరులు పాల్గొన్నారు.

# రహదారి నిర్మాణాల వద్ద క్యూఆర్ కోడ్

**పారదర్శకతకు పెద్దపీట వేసే యోచన**
**నిర్మాణ వ్యవహారాలపై ప్రజలు తెలుసుకునే అవకాశం**
**కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి**

**న్యూఢిల్లీ,అక్టోబర్29(జై భీమ్ న్యూస్):**

దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రధాన రహదారులపై క్యూఆర్ కోడ్ స్కానర్‌లను ప్రవేశపెట్టాలని కేంద్ర రహదారులు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రతిపాదించారు. దీంతో రోడ్ల న ఇర్మాణానికి సంబంధించిన అన్ని వివరాలు తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధిలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచడానికి ఇవి ఉపయోగ పడతాయన్నారు. పౌరులు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ ప్రాజెక్టు కోసం పని చేసిన కాంట్రాక్టర్లు, ఇంజినీర్లు, నిర్మాణానికి మంజూరుచేసిన బడ్జెట్, గడువు, నిర్వహణ వంటి కీలక వివరాలు వెల్లడవుతాయని పేర్కొన్నారు. 'స్మార్ట్ రోడ్ల భద్రత' అనే అంశంపై దిల్లీలో నిర్వహించిన ఓ సమావేశంలో ప్రసంగించిన గడ్కరీ ఈ వ్యాఖ్యలు చేశారు. రోడ్లు బాగా లేకపోతే అందరూ తననే నిందిస్తారని.. మొత్తం వ్యవస్థ చేసిన తప్పునకు తాను మాత్రమే ఎందుకు తిట్లు తినాలని, సోషల్ మీడియాలో ఆరోపణలపై ఎందుకు స్పందించాలని నితిన్ గడ్కరీ చమత్కరించారు. అందుకే రోడ్లకు సంబంధించిన సమాచారమంతా ప్రజలకు బహిర్గతం చేయాలనే ఉద్దేశంతో ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అప్పుడే రోడ్ల నిర్మాణంలో అవినీతికి పాల్పడే అధికారులకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. రోడ్లపై క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేయడం వల్ల దానిని మంజూరు చేసిన మంత్రి ఎవరు, దాని నిర్మాణం కోసం పనిచేసిన కార్యదర్శులు, కాంట్రాక్టర్లు, ఇంజినీర్లు వారి ఫోన్ నంబర్లు, ఫొటోతో సహా అన్ని వివరాలు ప్రజలకు, విలేకరులకు అందుబాటులో ఉంటాయి. ఆయా రోడ్లపై ఏదైనా సమస్య వస్తే వారు నేరుగా ఆ అధికారులనే ప్రశ్నించే అవకాశం ఉంటుందని అన్నారు. ఇది ప్రధానంగా ప్రజల్లో బాధ్యతను పెంచుతుందని, వివరాలు తెలుసుకునే వీలుంటుందని అన్నారు.




# స్పామ్ కాల్స్‌కు ఇక చెక్

**మోసపూరిత కాల్స్ సులువుగా గుర్తింపు**
**ట్రాయ్ ఆధ్వర్యంలో ట్రూకాలర్ సేవలు**

**న్యూఢిల్లీ,అక్టోబర్29(జై భీమ్ న్యూస్):**

భారత టెలికమ్యూనికేషన్ రంగంలో ఒక కీలక మార్పు రాబోతోంది. ఇకపై కాల్ వచ్చే సమయంలో నంబర్‌తో పాటు కాలర్ పేరు కూడా కచ్చితంగా కనిపించేలా ట్రాయ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. స్పామ్ కాల్స్‌ను అరికట్టే దిశగా కాలింగ్ నేమ్ ప్రజెంటేషన్ సేవను డీఫాల్ట్ ఫీచర్‌గా ప్రవేశ పెట్టాలని ట్రాయ్ అంగీకరించింది. అక్టోబర్ 28న విడుదలైన ఈ నిర్ణయం ప్రకారం ఇకపై కాల్ చేసిన వారి పేరు నంబర్‌తో పాటు రిసీవ్ చేసుకొనే వ్యక్తికి స్పష్టంగా కనిపిస్తుంది. ఈ సేవ అమలుకు సంబంధించిన చర్చలు చాలా కాలంగా కొనసాగుతున్నాయి. సేవ సాధ్యాసాధ్యాలపై సిఫార్సులు ఇవ్వాలని టెలికమ్యూనికేషన్స్ విభాగం 2022 మార్చిలో ట్రాయ్‌ను సంప్రదించింది. ఆ తర్వాత 2024 ఫిబ్రవరిలో ట్రాయ్ తన తొలి సిఫార్సులను సమర్పించగా.. 2025 సెప్టెంబరులో ఆని పునఃపరిశీలన కోరింది. ఈ నేపథ్యంలో ట్రాయ్ తాజాగా ఇచ్చిన సమాధానంలో ప్రభుత్వ సూచనలను పరిగణనలోకి తీసుకుని కొన్ని కీలక మార్పులతో తన మునుపటి సిఫార్సులను పునరుద్ధరించింది. ఈ సేవ ప్రధానంగా మోసపూరిత, స్పామ్ కాల్స్‌ను అరికట్టడమే లక్ష్యంగా దశలవారీగా ప్రవేశపెట్టబడుతుంది. ఇది అన్ని వినియోగదారులకూ డీఫాల్ట్‌గా యాక్టివ్‌గా ఉంటుంది. కానీ, అవసరమైతే ఆప్షనల్‌గా డిసేబుల్ చేసుకునే అవకాశం ఉంటుంది. వినియోగదారుల పేర్లు ఐఖఅ ధృవీకరించిన వివరాల ఆధారంగా చూపిస్తాయి. లైసెన్సింగ్ నియమాల్లో కాలింగ్ లైన్ ఐడెంటిఫికేషన్ నిర్వచనాన్ని విస్తరించి.. కాలింగ్ నేమ్ ను కూడా చేర్చనున్నారు. గోప్యత రక్షణలో భాగంగా.. ఆఖఏఖీ ఎంచుకున్న వినియోగదారుల పేర్లు మాత్రం ప్రదర్శించబడవు. వ్యాపార వినియోగదారులు తమ ట్రేడ్ నేమ్ లేదా ట్రేడ్‌మార్క్‌ను కాలర్ ఐడెంటిటీగా చూపించుకునే వీలు ఉంటుంది. కానీ, అది ప్రభుత్వ ధృవీకరణ పక్రియకు లోబడి ఉంటుంది. అలాగే కొత్త మొబైల్ పరికరాల్లో ఫీచర్ తప్పనిసరిగా ఉండేలా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ తో సమన్వయం చేయాలని ట్రాయ్ ప్రకటించింది. ఈ సేవను అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం మార్గదర్శకాలకు అనుగుణంగా సప్లిమెంటరీ సేవగా వర్గీకరించారు. ట్రాయ్ తాజా నిర్ణయం మేరకు టెలికాం ఆపరేటర్లకు ఒక వారంలో కనీసం ఒక సర్కిల్‌లో సేవ ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసింది. ఆ తర్వాత 60 రోజుల పైలట్ దశ పూర్తి చేసిన అనంతరం దేశవ్యాప్త రోల్‌అవుట్ జరగనుంది. ఈ కొత్త మార్పు ద్వారా కాల్ ట్రాన్స్‌పరెన్సీ పెరగడం, స్పామ్ లేదా మోసపూరిత కాల్స్‌ను సమర్థవంతంగా అరికట్టడం లక్ష్యంగా పెట్టుకున్నారు.




# సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీ టోర్నమెంటుకు టీం ఎంపిక

**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

తమిళనాడు, సేలం లోని వినాయక మిషన్స్ రీసెర్చ్ ఫౌండేషన్ లో అక్టోబర్ 29 నుంచి నవంబర్ 2 వ తేదీల మధ్య జరుగు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీ (విమెన్) టోర్నమెంట్ కు కాకతీయ విశ్వవిద్యాలయ టీం ను ఎంపిక చేసినట్టు, విశ్వవిద్యాలయ క్రీడా కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు, వీరిలో ఖమ్మం విశ్వవిద్యాలయ వ్యాయమ కళాశాల నుంచి పి.శారద, వరంగల్ తాళ్ల పద్మావతి ఫార్మసీ కాలేజీ నుంచి సి. హెచ్.వైష్ణవి, మహబూబాబాద్ టీజీటీ డబ్ల్యూఆర్డీసీ నుంచి డి.సునీత, నర్సంపేట్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నుంచి యు.సంజన, ఖమ్మం ఎంజేపీటీబీసీ కాలేజీ నుంచి బి.భార్గవి, హనంకొండ కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నుంచి ఎస్. అక్షర, బొల్లికుంట విప్స్ కాలేజీ నుంచి పి.శిరీష, స్టేషన్ ఘనాపూర్ %వీఙూదీజ% కాలేజీ నుంచి జే.జ్యోతి, ఖమ్మం %ఱ+ఔ=ణజ% నుంచి జి.కావ్యశ్రీ, వరంగల్ %దీ% కాలేజీ నుంచి బి.దివ్య, బొల్లికుంట %ఎజూజు% నుంచి వై. అనిత, హనంకొండ వాగ్దేవి డిగ్రీ కాలేజీ నుంచి జి.హారిక, దమ్మపేట, %ఱ+ఔ=ణజ% నుంచి ఎస్.అఖిల ఉనట్టు వీరికి బొల్లికుంట వాగ్దేవి కాలేజీ అఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ వ్యాయమ అధ్యాపకులు డాక్టర్ పి.అజయ్ మానేజర్ గా వ్యవహరిస్తారని ఆచార్య వై. వెంకయ్య తెలిపారు.

# కార్తీక వనబోజనాలకు రావాలని మంత్రి సురేఖకు ఆహ్వానం



**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

నవంబర్ 16న జరుగనున్న ఓరుగల్లు ఉమ్మడి జిల్లా విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ జాతీయుల కార్తీక వన భోజనాలకు ముఖ్య అతిథులుగా రావాలని కోరుతూ రాష్ట్ర దేవాదాయ,అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖను ఆహ్వానించినట్లు తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం హనుమకొండ రాంనగర్ లోని మంత్రి కొండా సురేఖ నివాసంలో కలిసి ఆహ్వాన పత్రాన్ని అందించినట్లు తెలిపారు. విశ్వబ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్తీక వనభోజనాల సమ్మేళనానికి తప్పకుండా హాజరవుతానని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు.కృష్ణమాచార్యులు రచించిన ఆచార్య నాగార్జున విశ్వబ్రహ్మ,విశ్వ శిల్పి రామప్ప గ్రంథాలను మంత్రికి అందించారు.మంత్రిని కలిసిన వారిలో సంఘ రాష్ట్ర కార్యదర్శి, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,హనుమకొండ జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు నాగ సోమేశ్వరాచారి,రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు వీరన్న తదితరులు ఉన్నారు.

## శ్రీశైలం రహదారిలో కోతకు గురైన రోడ్డు

నాగర్ కర్నూల్,అక్టోబర్29(జై భీమ్ న్యూస్): జిల్లా ఉప్పునుంతల మండలం లతిపూర్ సమీపంలో డిండి జలాశయం మత్తడి పరవళ్లు తొక్కుతూ ప్రవహిస్తోంది. దీంతో జాతీయ రహదారి కోతకు గురి కావడంతో బుధవారం సాయంత్రం నుంచి అధికారులు రాకపోకలను నిలిపేశారు. శ్రీశైలం నుంచి హైదరాబాద్ వెళ్లాల్సిన వాహనాలను అచ్చంపేట మండలంలోని హాజీపూర్ నుంచి వంగూరు మండలం చింతపల్లి కొండారెడ్డిపల్లి మీదుగా మళ్లించారు. కోతకు గురైన జాతీయ రహదారిని నాగర్ కర్నూల్ ఎస్పీ పరిశీలించారు. దీనిపై జాతీయ విపత్తు నిర్వహణ సంస్థకు అధికారులు సమాచారం అందించారు. మొంథా తుపాను ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండ పోత వర్షాలు కురుస్తున్నాయి.

# కూలిన బ్రహ్మంగారి ఇల్లు



**బ్రహ్మంగారిమఠం,అక్టోబర్29(జై భీమ్ న్యూస్):**

భారీ వర్షాలకు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నివాస గృహం మంగళవారం రాత్రి కుప్పకూలింది. కడప జిల్లా కందిమల్లయ్యపల్లె గ్రామంలో ఉన్న ఆయన ఇల్లు దక్షిణ వైపు గోడ కూలిపోయింది. 1979, 1982లో ముగ్గురు యాత్రికులు పాత ఇంటి స్థానంలో గదులు, వరండాను రాతి కట్టడంతో నిర్మించారు. గోడ కూలిపోవడానికి మఠం అధికారుల నిర్లక్ష్యమే కారణమని యాత్రికులు విమర్శిస్తున్నారు. టోకెన్ రూపంలో యాత్రికుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారే తప్ప కనీసం మరమ్మతులు కూడా చేయించకపోవడం బాధకరమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# మూడు జిల్లాల్లో నేడు స్కూళ్లకు సెలవు

**సిద్దిపేట, హన్మకొండ, ములుగులకు వర్తింపు**

**హైదరాబాద్,అక్టోబర్29(జై భీమ్ న్యూస్):**

మొంథా తుఫాన్ ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా సిద్దిపేట, హన్మకొండ, ములుగు జిల్లాల్లో బుధవారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో నదులు, వాగులు పొంగిప్రవహిస్తున్నాయి. రహదారులపై నీరు చేరి రాకపోకలు అంతరాయం ఏర్పడింది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లా కలెక్టర్లు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అధికారులు సంయుక్తంగా సమీక్ష నిర్వహించి, వర్షపాతం తీవ్రతను దృష్టిలో ఉంచుకుని గురువారం సిద్దిపేట, హన్మకొండ, ములుగు జిల్లాల్లోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రైవేట్ విద్యాసంస్థలు ఈ నిర్ణయానికి లోబడుతాయి. అలాగే వాతావరణ శాఖ హెచ్చరికలను పరిగణనలోకి తీసుకుని అధికారులు ప్రజలను జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తుఫాన్ ప్రభావం కొనసాగుతున్నందున అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని విజ్ఞప్తి చేశారు. తక్కువ ఎత్తు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే సమీపంలోని సురక్షిత ప్రదేశాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. హన్మకొండ పట్టణంలోని పలు ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ములుగు జిల్లా ఏటూరు నాగారం, గోవిందరావుపేట, తాడ్వాయి, వెంకటాపురం మండలాల్లో వాగులు పొంగి రహదారులు తెగిపోయాయి. కొందరు గ్రామాలు రోడ్డు మార్గం ద్వారా సంబంధాలు కోల్పోయాయి. స్థానిక ఎన్‌డీఆర్ఎఫ్, ÷ర్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నారు. అధికారులు ప్రజలకు హెచ్చరికలు జారీ చేసి, పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు.

# మొంథా తుఫాన్ ప్రభావం

**హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం**
**అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక**

**హైదరాబాద్,అక్టోబర్29(జై భీమ్ న్యూస్):**

హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో తెల్లవారుజాము నుంచి భారీ వర్షం కురిసింది. మొంథా తుఫాన్ ప్రభావంతో నగరం ముసురేసింది. పలుచోట్ల గట్టిగానే కురిసింది.,ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. నగరంలో కురుస్తున్న వర్షం వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. తరచూ.. సీవరేజీ ఓవర్ ఫ్లో అయ్యే మ్యాన్ హోల్స్ గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ముంపునకు గురైన ప్రాంతాల్లో మ్యాన్‌హోల్స్ దగ్గర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. డీప్ మ్యాన్‌హోల్స్ దగ్గర సీవరేజి సూపర్‌వైజర్లు ఉండేలా ఆదేశాలు జారీ చేశారు. నగర ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లోనూ మ్యాన్‌హోల్స్ మూతలను తెరవకూడదని అశోక్ రెడ్డి సూచించారు. ఎమ్జెర్గ÷న్సీ కోసం జలమండలి హెల్ప్ లైన్ 155313కి కాల్ చేయాలని ఆయన కోరారు. జంట జలాశయాల గేట్లు ఎత్తిన నేపథ్యంలో జలమండలి అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాగా, మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా తెలంగాణలోని పలు చోట్ల భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే నగరంలో గత కొన్ని రోజులుగా వర్షాలు పడుతున్నాయి. హైదరాబాద్ నగరంలో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు అతలాకుతలం అవుతున్నారు. వర్షాలతో రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లుతున్నాయి. పలు కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గచ్చిబౌలి, ఖాజాగూడ, నానక్‌రాంగూడ, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, గాంధీనగర్, కవాడిగూడ, భోలక్‌పూర్, అంబర్‌పేట, కాచిగూడ, నల్లకుంట, బర్కత్‌పురా, బీఎన్‌రెడ్డినగర్, మీర్‌పేట్, బాలాపూర్, బడంగ్‌పేట్, మహేశ్వరం, తుక్కుగూడ, పహాడీషరీఫ్, జవహర్‌నగర్, చిక్కడపల్లి, బాగ్‌లింగంపల్లి, దోమలగూడలో వర్షం కురుస్తోంది. నగర వ్యాప్తంగా భారీ వర్షం కురుస్తుండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# ఏన్కూర్ బ్రిడ్జి వద్ద కొట్టుకుపోయిన డిసిఎం

**ఖమ్మం,అక్టోబర్29(జై భీమ్ న్యూస్):**

తుపాన్ ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలంలో గల అంజనాజపురం నిమ్మవాగు బ్రిడ్జి పై నుండి నీళ్లు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కాగా, పల్లిపాడు -ఏన్కూర్ మార్గ మధ్యలో ఉన్న బ్రిడ్జిపై పొంగిపొర్లుతున్న నీటి ప్రవాహం నుంచి డ్రైవర్ డీసీఎం వ్యాను దాటించే ప్రయత్నం చేశాడు. అయితే బ్రిడ్జి మధ్యలోకి రాగానే వాహనం ఆగిపోవడంతో స్థానికులు డీసీఎంను వదిలి ఒడ్డుకు రావాలని ఎంత చెప్పిన వినలేదు. దీంతో డీసీఎం నీటి ప్రవాహంలో కొట్టుకు పోయింది. ఈ ప్రమాదంలో డీసీఎం డ్రైవర్ నీటిలో గల్లంతు అయ్యాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కారు లేకుంటే పిల్లను ఇవ్వలేని పరిస్థితి

**కారు కొనద్దని ఎవరికైనా చెప్పగలమా**
**టన్నెల్ ప్రాజెక్ట్ పై డికె శివకుమార్ ఆసక్తికర వ్యాఖ్య**
**దాంతో సమస్య పరిష్కారం కాదన్న బిజెపి ఎంపి తేజస్వి**

**బెంగళూరు,అక్టోబర్29(జై భీమ్ న్యూస్):**

సొంతకారు లేని అబ్బాయిలకు పిల్లను ఇవ్వరంటూ కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బెంగళూరులో ట్రాఫిక్ సమస్యలను తీర్చేందుకు ప్రతిపాదించిన టన్నెల్ రోడ్ ప్రాజెక్టును సమర్థిస్తూ కాంగ్రెస్ నేత ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయన మాటలను భాజపా ఎద్దేవా చేసింది. ఈ టన్నెల్ ప్రాజెక్టును రద్దు చేసి, మాస్ ట్రాన్స్‌పోర్ట్‌ను విస్తరించాలని భాజపా ఎంపీ తేజస్వీసూర్య డీకే ను కలిశారు. ఈ నేపథ్యంలో ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ప్రజలు కార్లు కొనడం వెనక ఉన్న సామాజిక పరిస్థితి సూర్యకు అర్థం కాదని వ్యాఖ్యానించారు. మీరు సొంత వాహనంలో రాకుండా నేను ఆపగలనా..? ప్రజలు వారి కుటుంబాలతో కలిసి సొంతవాహనాల్లో వెళ్లడానికే మొగ్గుచూపుతారు. వారిని కార్లు వాడొద్దని చెప్పగలమా..? అంతగా అవసరం అనుకుంటే ప్రజా రవాణా వాడుకోమని తమ నియోజకవర్గ ప్రజలకు ఎంపీలు విజ్ఞప్తి చేసుకోవచ్చు. అయితే దానిని ఎంతమంది వింటారో చూడాలి. కారులేని అబ్బాయిలకు పిల్లను ఇవ్వడానికి కూడా ప్రజలు ఆలోచిస్తున్న పరిస్థితి ఉందని శివకుమార్ మీడియాతో మాట్లాడారు. దీనిపై తేజస్వి స్పందిస్తూ.. బెంగళూరు ట్రాఫిక్ సమస్యను తీర్చడానికి టన్నెల్ రోడ్ ప్రాజెక్టును తీసుకువచ్చారని ఇంతకాలం నేను అపార్థం చేసుకున్నాను. కానీ ఇది ఒక సామాజిక సమస్యను తీర్చడానికి ఉద్దేశించిందని డిప్యూటీ సీఎం స్పష్టత ఇచ్చారు. నేను ఎంత తెలివితక్కువగా ఆలోచించాను' అని డీకే వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. ఉపముఖ్యమంత్రితో భేటీ సందర్భంగా టన్నెల్ రోడ్ ప్రాజెక్టుకు ప్రత్యామ్నాయాన్ని, ప్రజారవాణాకు ప్రాధాన్యత ఇచ్చేలా ప్రతిపాదనలు చేశానని వెల్లడించారు. అయితే వాటన్నింటిని ఆయన తిరస్కరించారని చెప్పారు. కర్ణాటక రాజధాని నగరమైన బెంగళూరులో ట్రాఫిక్ సమస్యలను తీర్చేందుకు ఉద్దేశించిన టన్నెల్ రోడ్ ప్రాజెక్టును సమర్థిస్తూ ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బుధవారంనాడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సొంత కారు లేని అబ్బాయిలకు పిల్లను ఇవ్వడానికి కూడా ప్రజలు ఆలోచించే పరిస్థితి ఉందని అన్నారు. దీనిపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వెంటనే స్పందించారు. రోడ్ ప్రాజెక్టు ఒక సామాజిక సమస్య తీర్చడానికి ఉద్దేశించిన అంశమని ఇంతవరకూ తాను ఆలోచించనే లేదని కౌంటర్ ఇచ్చారు. టన్నెల్ ప్రాజెక్టు రాజధాని ట్రాఫిక్ కష్టాలను తీరుస్తుందని డీకే చెబుతుండగా, ఆ ప్రాజెక్టును రద్దు చేసి ప్రజా రవాణాకు ప్రాధాన్యత ఇవ్వాలంటూ కొన్ని ప్రతిపాదనలను తేజస్వి సూర్య డిప్యూటీ సీఎం ముందుంచారు. డీకేను స్వయంగా ఆయన కలిశారు. అయితే ప్రత్యామ్నాయం అడిగితే సొరంగ మార్గమే వద్దని తేజస్వి చెప్పినందున ఆయన సలహాతో ప్రాజెక్టును ఆపేయలేమని డీకే మీడియా ముందు స్పష్టం చేశారు. ప్రజలు కార్లు కొనడం వెనక సామాజిక పరిస్థితి తేజస్వికి అర్థం కాదన్నారు. ఇవాళ సొంతకారు లేని అబ్బాయిలకు ఆడపిల్లను ఇవ్వడానికి కూడా వెనుకంజ వేస్తున్న పరిస్థితి ఉందని డీకే అన్నారు. డీకే వ్యాఖ్యలపై అంతే వేగంగా తేజస్వి స్పందించారు. బెంగళూరు ట్రాఫిక్ సమస్య తీర్చడానికి రోడ్ ప్రాజెక్ట్ తీసుకువచ్చారని తాను ఇంతకాలం అనుకున్నానని, కానీ ఇది ఒక సామాజిక సమస్యని తీర్చేందుకు ఉద్దేశించినదని డీకే స్పష్టత ఇచ్చారని అన్నారు. తాను చాలా తెలివి తక్కువగా ఆలోచించానంటూ వ్యాఖ్యానించారు. బెంగళూరు ట్రాఫిక్ సమస్యలతో ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతోన్న సంగతి తెలిసిందే ఈ ఐటీ రాజధాని కష్టాలకు టన్నెల్ ప్రాజెక్ట్ ఒక మంచి పరిష్కారం అని డీకే ఎప్పటినుంచో చెప్తున్నారు. దానివల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని, ప్రజా రవాణా విషయంలో సరైన పరిష్కారం కాదని సూర్య వ్యతిరేకిస్తున్నారు.

# పెనువిపత్తును మిగిల్చిన మొంథా తుపాను





**రాష్ట్రానికి తీవ్రమైన నష్టం జరిగింది**
**ఆస్తి నష్టం చాలా వరకు తగ్గేలా చర్యలు తీసుకున్నాం**
**పలు జిల్లాల్లో వరి, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి**
**నష్టపోయిన రైతులను, కౌలు రైతులను ఆదుకుంటాం**
**సత్వర నివేదికలు సిద్ధం చేసి కేంద్రానికి పంపిస్తాం**
**పునరావాస కేంద్రంలో ప్రజలను పరామర్శించిన చంద్రబాబు**
**ఏరియల్ సర్వే ద్వారా పరిస్థితిని సమీక్షించిన సిఎం**

**కొనసీమ,అక్టోబర్29(జై భీమ్ న్యూస్):**

మొంథా తుపాను పెనువిపత్తని.. రాష్ట్రానికి తీవ్రమైన నష్టం జరిగిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో బుధవారం ఆయన ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం రోడ్డుమార్గంలో వెళ్లి అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవులో పునరావాస కేంద్రాన్ని పరిశీలించి, తుపాను బాధితులను పరామర్శించారు. బాధితులకు నిత్యావసరాలు, పరిహారం అందించారు. ఈ సందర్భంగా సీఎం మీడియాతో మాట్లాడుతూ..మొంథా తుపానుపై ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకున్నాం. గతంలో తుపానుల సమయంలో పనిచేసిన అనుభవం నాకు ఉంది. ముందు జాగ్రత్తలు తీసుకుని ప్రాణనష్టం లేకుండా చూశాం. ఆస్తి నష్టం కూడా చాలా వరకు తగ్గేలా చర్యలు తీసుకున్నాం. పలు జిల్లాల్లో వరి, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో భారీ వర్షం నమోదైంది. ఆస్తి నష్టంపై నివేదిక వచ్చాక చర్యలు తీసుకుంటాం. కౌలు రైతులకు పరిహారం అందిస్తాం. మత్స్యకారులు, చేనేత కార్మికులకు అదనంగా 50 కిలోల చొప్పున బియ్యం ఇస్తున్నాం అని సీఎం తెలిపారు. మొంథా తుఫాను ప్రభావం వల్ల ఏపీలో పలు జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి. తుఫాను కారణంగా చేతికి అందివచ్చిన పంట పాడైపోయిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో మొంథా తుఫాను వల్ల జరిగిన ప్రాథమిక నష్టాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో అధికారులు రంగంలోకి దిగారు. ఈ సందర్భంగా మొంథా తుఫాను కారణంగా నష్టపోయిన రైతులని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే రెండు రోజుల్లో అధికారులు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సీఎం ఆదేశాలతో శరవేగంగా అధికారులు పంట నష్టంపై వివరాలు తెలుసుకుంటున్నారు. అయితే, ప్రాథమిక అంచనాలు వచ్చాక కేంద్ర ప్రభుత్వానికి నివేదించనుంది ఏపీ ప్రభుత్వం. 249 మండలాలు, 48 మున్సిపాలిటీల్లో 18 లక్షల మందిపై తుఫాను ప్రభావం ఉందని అధికారులు గుర్తించారు. మొంథా తుఫానుతో ఏపీలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారని అధికారులు తెలిపారు. మొంథా తుఫానుతో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో పంట నష్టంపై అధికారులు ప్రాథమిక అంచనా వేస్తున్నారు. జిల్లాలో పంటలు భారీగా దెబ్బతిన్నాయని చెప్పుకొచ్చారు. 10 వేల హెక్టార్లలో వరిపంట దెబ్బతిన్నట్లు అంచనా వేశారు. 5 వేల హెక్టార్లలో ఉద్యానవన పంటలకు నష్టం కలిగినట్లు అధికారులు గుర్తించారు. అలాగే, రెండు వేల ఎకరాల్లో రొయ్యల చెరువులు నీట మునిగాయని అధికారులు తెలిపారు. తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు బాధితుల కోసం ప్రోటోకాల్‌ను పక్కనపెట్టారు. సీఎం కాన్వాయ్ వెహికల్‌లో కాకుండా ఇన్నోవా కారులోనే బాధితుల వద్దకు వెళ్లారు. సాధారణ వాహనంలోనే బాధితుల దగ్గరకు వెళ్లారు. అల్లవరం మండలంలోని ఓడరేవుల సమీపంలో ఉన్న పునరావాస శిబిరాన్ని ముఖ్యమంత్రి సందర్శించారు. పునరావాస బాధితులకు 25 కేజీల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. దాదాపు అరగంట సేపు పునరావాస శిబిరంలోనే గడిపారు. పునరావాస శిబిరంలో వసతుల కల్పనపై బాధితులను అడిగి తెలుసుకున్నారు. అరగట్ల పాలెం, బెండమూరు లంక గ్రామాల్లో నీట మునిగిన పొలాలను సీఎం చంద్రబాబు పరిశీలించారు. రైతులను కలిసి మాట్లాడి పంట నష్టం వివరాలను తెలుసుకున్నారు. డ్రైనేజీ, గుర్రపు డెక్క సమస్య ఉందని, వాటిని క్లియర్ చేయాలని రైతులు ముఖ్యమంత్రిని కోరారు. రైతులు చెప్పిన విధంగా డ్రైన్లను క్లియర్ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

# గత ప్రభుత్వంలో అశాస్త్రీయంగా జిల్లాల విభజన

**రాజకీయ లబ్ధి కోసం జిల్లాల ఏర్పాటు**
**పరిపాలనకు అనుగుణంగా మార్పులు,చేర్పులు**
**కేబినేట్ సబ్‌కమిటీ మరోమారు భేటీ**
**వివరాలు వెల్లడించిన మంత్రులు అనగాని, నారాయణ,నాదెండ్ల**

**అమరావతి,అక్టోబరు 29 (జై భీమ్ న్యూస్):**

గత వైసీపీ ప్రభుత్వం అశాస్త్రీయంగా జిల్లాలని పునర్విభజించిదని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శలు చేశారు. జగన్ హయాంలో రాజకీయంగా లబ్ధి పొందేందుకు జిల్లాలు పునర్విభజించిదని ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో పరిపాలన సౌలభ్యం ఉండేలా తాము చర్యలు తీసుకున్నామని చెప్పుకొచ్చారు. పరిపాలన సక్రమంగా జరిగేలా జిల్లాలు పునర్విభజనలో మార్పులు, చేర్పులు చేశామని స్పష్టం చేశారు. సోమవారం లేదా మంగళవారం మరోసారి సమావేశమై తుది నివేదిక సిద్ధం చేసి సీఎం చంద్రబాబుకి ఇస్తామని పేర్కొన్నారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణపైరాష్ట్ర కేబినెట్ సబ్ కమిటీ బుధవారం సచివాలయంలో సమావేశమైంది. ఈ సమావేశానికి మంత్రులు నారాయణ, వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై మంత్రులు చర్చించారు. సీఎం చంద్రబాబుతో మంగళవారం మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. సీఎం చంద్రబాబు ఇచ్చిన సూచనలపై అధికారులతో మంత్రులు చర్చించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో అశాస్త్రీయంగా జరిగిన జిల్లాల విభజనను సరిదిద్దడంపై ఈ సమావేశంలో చర్చించామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. జిల్లాల విభజనతో ఉన్న ఇబ్బందులను పరిష్కరిస్తామని ఎన్నికల సందర్భంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆ హామీని నెరవేర్చే విధంగా ఇచ్చిన నివేదికపై సీఎం చంద్రబాబు కొన్ని మార్గదర్శకాలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. వాటితోపాటు కమిటీలో ఉన్న మంత్రులు ఇచ్చిన సూచనలను కూడా కూలంకుషంగా చర్చించామని పేర్కొన్నారు. మండలాలు, పంచాతీయలు విభజన చేయకుండా నియోజక వర్గమంతా ఒకే డివిజన్‌లో ఉండాలని నిర్ణయించామని అన్నారు. మరోసారి ఈ విషయంపై సమావేశమై నివేదికను రూపొందించి సీఎంకు అందజేస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. అమరావతి రైతులకు ప్లాట్‌ల కేటాయింపు, రిజిస్ట్రేషన్లపై కొందరూ అసత్య ప్రచారం చేస్తున్నారని మంత్రి నారాయణ ఫైర్ అయ్యారు. సోషల్ మీడియాలో ప్రజలను తప్పుదోవ పట్టించేలా పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. రైతులకు రిటర్నబుల్ ప్లాట్‌ల కేటాయింపు, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ దాదాపు తుది దశకు చేరుకుందని వివరించారు. ల్యాండ్ పూలింగ్ కింద 30,635 మంది రైతులకు 34,911.23 ఎకరాలు కేటాయించాల్సి ఉందని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకూ 2,727 మంది రైతులకు 3,188 ఎకరాల్లో ఎ÷-లాట్‌ల కేటాయింపు పూర్తయిందని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఇంకా 991 మంది రైతులకు 719 ఎకరాలు మాత్రమే ప్లాట్‌లు కేటాయించాల్సి ఉందని తెలిపారు. రిటర్నబుల్ ఎ÷-లాట్‌లలో ఇంకా 2501 మందికి 8441 ఎ÷-లాట్‌లు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని వివరించారు. వివిధ కారణాలతో రిజిస్ట్రేషన్‌లు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. రైతులతో మాట్లాడి పెండింగ్ రిజిస్ట్రేషన్‌లు పూర్తి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. రాబోయే నాలుగు నెలల్లో ఎ÷-లాట్‌ల కేటాయింపు, రిజిస్ట్రేషన్‌లు మొత్తం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. సాంకేతిక సమస్యలతో 484 మంది రైతులకు 3.15 కోట్ల కౌలు చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. రైతులకు అవాస్తవాలు చెప్పి గందరగోళానికి గురి చేయొద్దని కోరారు మంత్రి నారాయణ. కేంద్ర ప్రభుత్వం చేయబోయే జనగణనకు ముందే జిల్లాల పునర్వ్యవస్థీకరణ నివేదిక ఇస్తామని పౌరసరఫరాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. ఈ సమయాన్ని కూడా పరిగణనలోకి తీసుకొని అధ్యయనం చేసి నివేదిక ఇస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.



# సముద్రంలో గల్లంతయిన యువ మత్స్యకారుడు

**కాకినాడ,అక్టోబర్29(జై భీమ్ న్యూస్):**

కాకినాడ నగరం దుమ్ములపేటకు చెందిన గద్దేపల్లి సాయిరామ్ (21) అనే యువకుడు మంగళవారం సాయంత్రం 4 గంటల సమయంలో కుంభాభిషేకం రేవు వద్ద నిలుపుదల చేసిన బోట్లను తాళ్లతో కట్టేందుకు వెళ్లాడు. ఆ క్రమంలో ? సముద్రంలో ఆ యువకుడు గల్లంతయ్యాడు. అయితే విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గల్లంతయిన యువకుడి ఆచూకీ కోసం అధికారులు గాలింపు ముమ్మరం చేశారు. దీనిలో భాగంగా బుధవారం ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ , ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలతో కలిసి రెస్క్యూ ఆపరేషన్ లో పాల్గొన్నారు. బోట్లపై వెళ్లి వలలు వేసి ఎన్ డీ ఆర్ ఎఫ్ బృందాలు గాలిస్తున్నాయి. బుధవారం ఉదయం నుండి కూడా రెండు బృందాలు గాలిస్తున్నప్పటికీ సాయంత్రం వరకు మత్స్యకార యువకుడికి సంబంధించిన ఆధారాలు లభించలేదు.

# ఇళ్లు నష్టపోయిన మత్స్యకారులను ఆదుకోవాలి

**అనకాపల్లి,అక్టోబర్29(జై భీమ్ న్యూస్):**

తుఫాను కారణంగా గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు గ్రామంలో రేకు, పూరి గుడిసెలు తీవ్రంగా నష్టపోయాయి. వీరికి ప్రభుత్వం నష్టపరిహారం అందించి మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలని సిపిఎం నేతలు బుధవారం పూడిమడక గ్రామంలో పర్యటించారు. పూడిమడక తుఫాను భవనంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని పరిశీలించి గ్రామంలో తుఫాను వల్ల ఇబ్బందులుపడుతున్న మత్స్యకార కుటుంబాలను పరామర్శించడం జరిగింది. ప్రభుత్వం మత్స్యకార కుటుంబాలకు 50 కేజీల బియ్యం అందచేస్తామని ప్రకటించింది ఒక్క బియ్యంతో కాకుండా మత్స్యకారులకు నిత్యావసర వస్తువులు బియ్యంతోపాటు పప్పులు నూనెలు వంటి నిత్యావసర వస్తువులు సరఫరా చేసి ఆదుకోవాలని కోరారు. తుఫాను కారణంగా తుఫానుకు ముందు మూడు రోజులు తుఫాన్ తర్వాత మూడు రోజులు వారం రోజులపాటు వేటసాగక అర్థాకలితో బతుకుతున్నారు వీరికి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం అచ్చుతాపురం కన్వీనర్ ఆర్.రాము, పూడిమడక శాఖ కార్యదర్శి చాపల తాతయ్య, మైలపల్లి నూకరాజు, తెడ్డుకాసులు, మైలపల్లి నాయుడు, మత్స్యకారులు పాల్గొన్నారు.

## మూసీనదికి వరదపోటు.. ఏడుగేట్లు ఎత్తి నీటి విడుదల

**నల్లగొండ,అక్టోబర్29(జై భీమ్ న్యూస్):**

నల్లగొండ జిల్లా కేతేపల్లి మండల పరిధిలోని మూసీ నదికి వరద పోటెత్తింది. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో పాటు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నుంచి మూసీకి భారీగా వరద నీరు వచ్చి చేరుకుంటుంది. ఈ నేపథ్యంలో మూసీ ప్రాజెక్టు ఏడు గేట్లను 4 అడుగుల మేర ఎత్తి దిగువకు 20 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మూసీ ప్రాజెక్టు 3, 4, 5, 6, 8, 10, 12 క్రస్ట్ గేట్లను 4 అడుగుల మేర ఎత్తినట్లు అధికారులు తెలిపారు. గేట్లను ఎత్తడంతో దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. జూలూరు- రుద్రవెల్లిలో లెవల్ బ్రిడ్జి వద్ద మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో పోచంపల్లి- బీబీనగర్ మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు బీబీనగర్, భువనగిరికి వెళ్లేందుకు పెద్ద రావులపల్లి నుండి చుట్టూ తిరిగి వెళుతున్నారు. మూసీ ఉధృతితో అధికారులు ఇరు వైపులా భారీ కేడ్లు ఏర్పాటు చేశారు. అధికారులు పోలీసులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మూసీ పరివాహక ప్రాంతాల్లో సంచరించవద్దని మండల తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంఆర్ఐ గుత్తా వెంకట్ రెడ్డి సూచించారు.

# బీహార్‌లో రిమోట్ కంట్రోల్ పాలన





**నితీశ్‌ను ముందు పెట్టి నడుపుతున్న బిజెపి**
**ఎన్నికల ప్రచారంలో రాహుల్ విమర్శలు**

**పాట్నా,అక్టోబర్29(జై భీమ్ న్యూస్):**

నీతీశ్ కుమార్‌ను ఎదురుగా పెట్టి బిహార్‌లో భాజపా రిమోట్ కంట్రోల్ సర్కారును నడుపుతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. భాజపా నేతృత్వంలోని కేంద్రం సామాజిక న్యాయానికి వ్యతిరేకమని విమర్శించారు. ప్రతిపక్షాలు పట్టుబట్టడం వల్లే మోదీ ప్రభుత్వం కుల గణనకు అంగీకరించిందన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ముజఫ్ఫర్‌పుర్‌లో నిర్వహించిన తన తొలి ప్రచార సభలో రాహుల్ ప్రసంగించారు. మహారాష్ట్ర, హరియాణాల్లో ఓట్ల చోరీ జరిగిందని, బిహార్‌లోనూ ఇది పునరావృతమవుతుందని ఆరోపించారు. బిహార్ ప్రభుత్వం రిమోట్ కంట్రోల్ ద్వారా నడుస్తోందని తేజస్వీ యాదవ్ ఆరోపించారు. ఆయన వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నాను. భాజపా కేవలం నీతీశ్ కుమార్‌ను వాడుకుంటోంది. దేశసంపద కొంతమంది సంపన్నుల చేతుల్లోకి వెళ్లిపోతోంది. బిహార్ వంటి ప్రాంతాలు పేదరికంలో కూరుకుపోవడానికి ఇదే కారణం. నోట్ల రద్దు వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు జరిగిన నష్టంపై ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారు. ఛఠ్ పూజ సందర్భంగా దిల్లీలోని యుమునా నది ఘాట్ వద్ద పూజలు చేయనున్నట్లు ప్రకటించిన ఆయన.. ఆ తర్వాత అది కృత్రిమంగా నిర్మించిందని తెలుసుకుని వెనకడుగు వేశారని రాహుల్ విమర్శించారు. ఓట్ల కోసం ప్రధాని మోదీ ఎంతకైనా వెళ్తారంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. బిహార్ లో 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రయోజనాలు కాపాడతామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామన్నారు. రాష్ట్ర ప్రజలు తమ సామర్థ్యాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆధునిక నలంద విశ్వవిద్యాలయానికి కాంగ్రెస్ హయాంలోనే నాంది పడిందన్నారు. భవిష్యత్తులో అమెరికన్లు సైతం తమ ఉన్నత విద్య కోసం ఇక్కడి వస్తారని జోస్యం చెప్పారు. తాము అధికారంలోకి వస్తే రూ.500కే వంటగ్యాస్ సిలిండర్లు అందజేస్తామని ఆర్జేడీ నేత, 'మహాగఠ్‌బంధన్' సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ ప్రకటించారు. ఇటీవల కాలంలో ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రంలో తీసుకున్న అనేక ప్రజాకర్షక చర్యలు.. గతంలో తాను ఇచ్చిన హామీలకు నకలు అని విమర్శించారు. బయటి వ్యక్తుల నియంత్రణలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దెదించాలని పిలుపునిచ్చారు. అవినీతి, శాంతిభద్రతలపై రాజీలేని వైఖరిని అవలంబిస్తానని తెలిపారు. ప్రధాని మోదీపై రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలను భాజపా తీవ్రంగా ఖండించింది. ఆయన వీధి రౌడీలా మాట్లాడారంటూ మండిపడింది. ప్రధానికి ఓటు వేసిన ప్రతి వ్యక్తిని ఆయన అవమానించారు. ఓటర్లను, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి. కాంగ్రెస్, రాహుల్ గాంధీ చొరబాటుదారులకు బహిరంగంగా అండగా నిలుస్తున్నారని దుయ్యబట్టింది.

## 8వ వేతన సవరణ సంఘంతో గొప్ప నిర్ణయం

**కేబినెట్ నిర్ణయంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హర్షం**



**హైదరాబాద్,అక్టోబర్29(జై భీమ్ న్యూస్) :**

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ దిశగా కేంద్ర కేబినెట్ తీసుకున్న కీలక నిర్ణయంపై కేంద్రమంత్రి జీ. కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 8వ వేతన సవరణ సంఘం విధివిధానాలను ఆమోదించినందుకు కేంద్ర కేబినెట్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన స్పందించారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్' అనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ నినాదం ఆధారంగా దేశంలోని ప్రతివర్గం సమగ్రాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కృషికి సరైన గుర్తింపు ఇవ్వడమే కాకుండా, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఈ నిర్ణయం కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. వేతన సవరణతో ఉద్యోగుల్లో ఉత్సాహం పెరగడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఉత్పాదకత పెరిగి ప్రజా సేవల నాణ్యత మరింత మెరుగవుతుందన్నారు. ఉద్యోగుల ఆర్థిక స్థితి మెరుగుపడటం ద్వారా దేశీయ వినియోగం పెరిగి, ఆర్థిక వృద్ధికి కూడా ఊతమిస్తుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల సంక్షేమం, ఉద్యోగుల ప్రయోజనాల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. ఆయన పేర్కొంటూ మోదీ గారు నాయకత్వం వహించిన తర్వాత 2016లో 7వ వేతన సవరణ కమిషన్ ద్వారా ఉద్యోగులకు అనుకూలమైన సంస్కరణలు తీసుకువచ్చారు. 2006లో జరిగిన 6వ పీఆర్సీలో కనీస వేతనం రూ.7 వేలుగా ఉండగా, 7వ పీఆర్సీలో దాన్ని రెండున్నర రెట్లు పెంచి రూ.18 వేలుగా నిర్ణయించారు. అంతేకాకుండా, కనీసం 3 శాతం ఇంక్రిమెంట్ తప్పనిసరిగా ఇవ్వాలనే నిర్ణయం కూడా మోదీ ప్రభుత్వంలోనే తీసుకున్నారని గుర్తుచేశారు. ఇప్పుడు 8వ పీఆర్సీ ద్వారా కేంద్ర ప్రభుత్వం మరిన్ని మార్పులు తీసుకువచ్చిందని, ఈ నిర్ణయం ద్వారా 50 లక్షలకు పైగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 65 లక్షలకు పైగా పెన్షనర్లు లబ్ది పొందనున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా ఉద్యోగుల సంక్షేమానికి, ఆర్థికాభివృద్ధికి ద్విగుణీకృత ఉత్సాహాన్ని నింపుతుందన్నారు.

## గూఢచర్యానికి పాల్పడుతున్న వ్యక్తి

**పసిగట్టి అరెస్ట్ చేసిన ఢిల్లీ పోలీసులు**

**న్యూఢిల్లీ,అక్టోబర్29(జై భీమ్ న్యూస్):**

గూఢచర్యానికి పాల్పడడమే గాకుండా నకిలీ పాస్‌పోర్ట్ రాకెట్ నడుపుతోన్న 59 ఏళ్ల వ్యక్తిని దిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. విదేశీ అణు శాస్త్రవేత్తలతో అతడికి సంబంధాలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. నిందితుడి పేరు మహమ్మద్ అదిల్ హుస్సైనీగా గుర్తించారు.. ఇంకా రెండుమూడు మారుపేర్లతో విదేశాల్లోని అణుశాస్త్రవేత్తలను పలుమార్లు సంప్రదించినట్లు, పాక్ సహా పలు దేశాలకు పర్యటించినట్లు వెల్లడించాయి. అతడు భారత్‌కు చెందిన సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నాడని అధికారులు అనుమానిస్తున్నారు. తనిఖీల్లో భాగంగా అతడి నుంచి అసలు, నకిలీ పాస్‌పోర్టులను స్వాధీనం చేసుకున్నారు. దేశ భద్రతలో కీలకమైన సంస్థలకు సంబంధించిన ఐడీ కార్డులు కలిగిఉన్నట్లు గుర్తించారు. అతడి నెట్‌వర్క్ ఝార్ఖండ్‌లోని జంషెడ్‌పుర్ నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తోందని, అక్కడ నకిలీ ఐడీలు, పాస్‌పోర్టులను తయారుచేస్తున్నారని తెలిపారు. రష్యా అణుశాస్త్రవేత్త నుంచి డిజైన్‌ను ఇరాన్ శాస్త్రవేత్తకు విక్రయించినట్లు దర్యాప్తులో భాగంగా అదిల్ వెల్లడించినట్లు సమాచారం. అలా వచ్చిన సొమ్మును దుబాయ్‌లో పెట్టుబడి పెట్టినట్లు తెలుస్తోంది. అదిల్‌తో పాటు అతడి సోదరుడు అక్తర్ సున్నితమైన సమాచారాన్ని విక్రయించి, నకిలీ పత్రాల ద్వారా పలు దేశాలకు చెందిన పాస్‌పోర్టులు పొందినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అక్తర్‌ను కూడా పోలీసులు అరెస్టు చేశారు. కేఫ్‌ను నడుపుతోన్న మరో అనుమాతుడిని అరెస్టు చేయగా.. నెట్‌వర్క్‌లో భాగమైన మిగిలినవారు పరారీలో ఉన్నారని పోలీసు అధికారి ప్రమోద్‌సింగ్ కుశ్వాహ మీడియాకు వెల్లడించారు. ఈ నెట్‌వర్క్ ద్వారా ఎంతమందికి నకిలీ పాస్‌పోర్టులు అందాయనే దిశగా పోలీసులు ఆరా తీస్తున్నారు.

## రానున్న నాలుగురోజులు చాలా కీలకం

**ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలన్న మంత్రి సత్యకుమార్**

**అమరావతి,అక్టోబర్29(జై భీమ్ న్యూస్) :**

మొంథా తుఫాను దృష్ట్యా రాబోయే నాలుగు రోజులు చాలా కీలకమైనవని.. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్యా, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. మొంథా తుఫానుతో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. పై నుంచి కింది స్థాయి అధికారుల వరకు సీఎం చంద్రబాబు నిరంతరం ముందస్తుగా అప్రమత్తం చేశారని వివరించారు. సీఎం చంద్రబాబు ఆర్టీజీఎస్‌లో కూర్చుని తుఫాన్ పరిస్థితులపై ఎప్పటికప్పుడూ సమీక్షిస్తూ.. అధికారులకి తగిన ఆదేశాలు ఇచ్చారని పేర్కొన్నారు. తుఫాను నేపథ్యంలో ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా సీఎం చంద్రబాబు ముందస్తు చర్యలు తీసుకున్నారని చెప్పుకొచ్చారు. పెద్ద విపత్తు నుంచి రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు కాపాడారని ఉద్ఘాటించారు. సీఎం చర్యలతో ప్రజలు అంతా ఊపిరి పీల్చుకుంటున్నారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర ప్రభుత్వం సైతం ఢిల్లీలోనూ కంట్రోల్ రూం ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సహకారం అందించారని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడూ చర్యలు తీసుకోవడం ద్వారా తుఫాను విపత్తు నుంచి ఏపీని కాపాడారని నొక్కిచెప్పారు మంత్రి సత్యకుమార్ యాదవ్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 2555 మంది గర్భిణులను ఆస్పత్రులకు తరలించి ప్రసవం కోసం వైద్యం అందించామని చెప్పుకొచ్చారు. తుఫాను ప్రాంతాల్లో మందుల కొరత లేకుండా వైద్యా, ఆరోగ్యశాఖ చర్యలు తీసుకుందని స్పష్టం చేశారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో క్లోరినేషన్ చేస్తూ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో 671 అంబులెన్సులు, 885.. 104 సంచార వాహనాలను అందుబాటులో ఉంచామని వెల్లడించారు. ప్రజలు వ్యక్తిగత , పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ప్రజలు కాచి వడబోసిన నీటినే తాగాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఉచిత రేషన్

**అధికారులను ఆదేశించిన డిప్యూటి సిఎం**

**అమరావతి,అక్టోబర్29(జై భీమ్ న్యూస్) :**

తుపాను ప్రభావిత ప్రాంత ప్రజలకు నిత్యావసర సరుకులను ఉచితంగా పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. తుపాను బాధిత కుటుంబానికి 25 కేజీల చొప్పున బియ్యాన్ని ఉచితంగా ఇవ్వాలని ఆదేశించింది. నిత్యావసర సరుకుల పంపిణీపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి, ఉపాధి కోల్పోయిన మత్స్యకారులు, చేనేత కార్మికులకు నిత్యావసరాలను ఉచితంగా అందించేందుకు కూటమి ప్రభుత్వం సన్నద్ధమైందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్దేశిరచిన విధంగా అధికార యంత్రాంగం నిత్యావసరాలను సమకూర్చిందని చెప్పారు. బియ్యం 25 కేజీలు (మత్స్యకారులకు, చేనేత కార్మికులకు 50 కేజీలు), కందిపప్పు కేజీ, పామాయిల్ ఒక లీటర్, ఉల్లిపాయలు కేజీ, బంగాళాదుంపలు కేజీ, పంచదార కేజీ చొప్పున అందిస్తారన్నారు. పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాలను అనుసరించి ఆ శాఖ అధికార యంత్రాంగం అన్ని రేషన్ షాపులకు వీటిని చేర్చిందని డిప్యూటీ సీఎం వెల్లడించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని 14,415 రేషన్ షాపుల్లో 1 లక్ష మెట్రిక్ టన్నుల బియ్యం, 3424 మెట్రిక్ టన్నుల పంచదారతో పాటు ఇతర నిత్యావసరాలను పంపిణీకి సిద్ధంగా ఉంచారన్నారు. నిత్యావసరాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారని చెప్పారు. హోమ్, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత, రెవెన్యూ శాఖ మంత్రి సత్య అనగాని సహాయ చర్యలను, ఆహారం, నిత్యావసరాల పంపిణీని సమన్వయం చేస్తున్నారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు.

## మరో 51మంది మావోల లొంగుబాటు

**రాయ్‌పూర్,అక్టోబర్29(జై భీమ్ న్యూస్):**

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో 51మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 20మందిపై మొత్తంగా రూ.66 లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు బుధవారం ప్రకటించారు. 51మందిలో తొమ్మిది మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన వారిలో పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పిఎల్‌జిఎ) బెటాలియన్ నెంబర్01 మరియు నెంబర్లు 01,02 మరియు 05కు చెందిన ఐదుగురు సభ్యులు, ఏరియా కమిటీ మరియు గ్రూప్‌కు చెందిన ఏడుగురు సభ్యులు ఉన్నారు. స్థానిక సంస్థ స్క్వాడ్ (ఎల్‌ఓఎస్) గ్రూప్‌కు చెందిన ముగ్గురు సభ్యులు, ఒక మావోయిస్టు గ్రూప్ కమాండర్, మావోయిస్టుల బృందానికి చెందిన 14మంది సభ్యులు, 20మంది దిగువ స్థాయి సభ్యులు ఉన్నారని బీజాపూర్ ఎస్‌పి తెలిపారు. 2024 జనవరి నుండి, బీజాపూర్‌లో మొత్తం 650మంది మావోయిస్టులు జనజీవన స్రవంతిలో చేరారని, ఎన్‌కౌంటర్లలో 196మంది మరణించారని అన్నారు. 986మంది మావోయిస్టులను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు.

## రైల్వే స్టేషన్లలో హెల్ప్ డెస్క్‌లు

**హైదరాబాద్,అక్టోబర్29(జై భీమ్ న్యూస్):**

తీరం దాటిన మొంథా తుఫాన్ ఎఫెక్ట్‌తో తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.. తీర ప్రాంతాల జిల్లాలో విధ్వంసం సృష్టించిన మొంథా.. మిగతా జిల్లాల్లోనూ తీవ్ర పంట నష్టాన్ని మిగిల్చింది.. ఇక, తుఫాన్ ప్రభావంతో.. ఈస్ట్ కోస్ట్, సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో పెద్ద సంఖ్యలో రైళ్లను పూర్తిగా రద్దు చేయాల్సిన పరిస్థితి.. కొన్ని రైళ్లను దారి మళ్లించగా.. కోస్తా ప్రాంతాలు.. విజయవాడ మీదుగా నడవాల్సిన చాలా రైళ్లను రద్దు చేశారు.. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని ప్రధాని రైల్వే స్టేషన్లలో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసింది రైల్వే శాఖ..

## ఫీజు బకాయిలను వెంటనే చెల్లించండి: కృష్ణయ్య

**హైదరాబాద్,అక్టోబర్29(జై భీమ్ న్యూస్):**

స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం త్వరలో బీసీ రథయాత్ర చేపట్టనున్నట్లు తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు. బీసీ రిజర్వేషన్ల అమలును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పూర్తి చేయకపోతే నవంబరు రెండవ వారంలో రథయాత్ర ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇంజనీరింగ్, పీజీ, డిగ్రీ కాలేజీ విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలని ఎంపీ ఆర్. కృష్ణయ్య మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. ఈ సందర్భంగా విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయకపోవడం తగదన్నారు.

## మరో గిరిజన జిల్లాల ఏర్పాటు చేయాలి

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు**

**విజయవాడ,అక్టోబర్29(జై భీమ్ న్యూస్):**


పాలనా సౌలభ్యం, ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని చింతూరు, రంపచోడవరం, పోలవరం డివిజన్‌లను కలిపి ప్రత్యేక గిరిజన జిల్లాగా ఏర్పాటు చేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనికి సంబంధించి బుధవారం ఓ ప్రకటనను విడుదల చేశారు. ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న ఈ ప్రాంతాలను తూర్పుగోదావరి జిల్లాలో కలపాలనుకోవడం సరైంది కాదు అని అన్నారు. జిల్లాలు, మండళ్ల సరిహద్దుల పునర్విభజన కోసం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘం కొత్తగా రెండు కొత్త జిల్లాలను (మదనపల్లె, మార్కాపురం) ప్రతిపాదించినట్లు మీడియాలో వార్తలొచ్చాయని తెలిపారు. గత ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు చింతూరు, రంపచోడవరం, పోలవరం ప్రాంతాలతో ప్రత్యేక జిల్లా ఏర్పాటు ప్రస్తానం లేకపోవడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. పైగా చింతూరు, రంపచోడవరం రెవెన్యూ డివిజన్‌లను తూర్పుగోదావరి జిల్లాలో కలపాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఉపసంఘంతో చెప్పినట్లుగా వార్తలొచ్చాయన్నారు. ఈ రెండు రెవెన్యూ డివిజన్‌లతోపాటు, పోలవరం నియోజకవర్గాన్ని కూడా కలిపి ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలన్నది అక్కడ గిరిజనుల వాంఛగా ఉంది అని తెలిపారు. మంత్రివర్గ ఉపసంఘం రాష్ట్రంలో విస్తఅతంగా పర్యటించి ప్రజల నుండి వినతులు స్వీకరించకుండానే అక్కడక్కడ కొంతమంది అభిప్రాయాలు తీసుకొని పాక్షిక అభిప్రాయాలకు వచ్చినట్లుగా కనిపిస్తున్నదన్నారు. మరోసారి బహిరంగంగా ప్రజల అభిప్రాయాలు తీసుకొని సమగ్ర నివేదిక ఇవ్వాలని శ్రీనివాసరావు కోరారు.

## జలమయమైన ఒంటోలు పట్టణం

**ఒంగోలు,అక్టోబర్29(జై భీమ్ న్యూస్):**

తీరం దాటిన మొంథా తుపాను క్రమంగా బలహీనపడుతోంది. తుపాను ప్రభావంతో ప్రకాశం జిల్లాలోని ఒంగోలు పట్టణంలో భారీ వర్షం కురిసింది. రోడ్లన్నీ చెరువులను తలపించేలా మారాయి. కురిసిన వర్షాలకు ఒంగోలు నగరం పూర్తిగా జలదిగ్బంధంలోకి వెళ్లిపోయింది. జనజీవనం పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. రాకపోకలు నిలిచిపోయాయి. ఒంగోలు కార్పొరేషన్ పరిధిలోని ప్రాంతాలన్నీ పూర్తిగా నీటమునిగాయి.


జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem TV



# శ్రీలంకలో బిజీగా పెద్ది టీమ్

### జాన్వీ, రామ్‌చరణ్‌పై పాట చిత్రీకరణ

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న ప్యాన్ ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'పై ప్రేక్షకుల్లో అంచనాలు పెంచుతున్నాయి. 'ఉప్పెన'తో సెన్సేషన్ సృష్టించిన బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే భారీ క్రేజ్ సంపాదించుకుంది. తాజా సమాచారం ప్రకారం, 'పెద్ది' టీమ్ ప్రస్తుతం శ్రీలంకలో కీలకమైన షెడ్యూల్‌లో బిజీగా ఉంది. అక్కడ రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటపై ఓ అందమైన పాటను చిత్రీకరిస్తున్నారు. ఈ పాటకు ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో, ఇది విజువల్‌గా, మ్యూజికల్‌గా గ్రాండ్ ట్రీట్‌గా మారబోతోందని ఫిల్మ్‌నగర్ టాక్. రామ్ చరణ్ కూడా ఇటీవల శ్రీలంక బయలుదేరినట్లు సమచారం. ఇంతలో, శ్రీలంక లొకేషన్స్ నుంచి కొన్ని ఆసక్తికరమైన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. డైరెక్టర్ బుచ్చిబాబు సానా, సినిమాటోగ్రాఫర్ రత్నవేలు కలిసి దిగిన ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఆ ఫోటోల్లో ఇద్దరూ ఒక పాత రైల్వే ట్రాక్ టన్నెల్ ముందు నిలబడి ఉన్నారు. ఈ లొకేషన్ చూసి ఫ్యాన్స్‌లో ఆసక్తికరమైన చర్చ మొదలైంది. ఇది కేవలం సాంగ్ కోసం మాత్రమేనా? లేక సినిమాలో కీలకమైన యాక్షన్ లేదా ఎమోషనల్ సీక్వెన్స్‌కు సంబంధించిందా? అని ముచ్చటించుకుంటున్నారు. ఆ టన్నెల్ బ్యాక్‌డ్రాప్ సినిమాకు ప్రత్యేకమైన భావోద్వేగ టచ్ ఇస్తుందని అంచనా. రత్నవేలు వంటి టాప్ సినిమాటోగ్రాఫర్ ఈ ప్రాజెక్ట్‌లో ఉండటంతో, విజువల్స్ నెక్ట్స్ లెవల్‌లో ఉంటాయని ఫ్యాన్స్ నమ్మకం. బుచ్చిబాబు, రత్నవేలు ఇద్దరి కాంబినేషన్ పిక్స్ ఆ అంచనాలను మరింత పెంచాయి. మొత్తానికి, 'పెద్ది' టీమ్ శ్రీలంకలో ఫుల్ స్వింగ్‌లో షూటింగ్ జరుపుకుంటోంది. విలేజ్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో చరణ్‌ను మల్టిపుల్ లుక్స్‌లో చూడబోతున్నారని టాక్. 2026 మార్చి విడుదల లక్ష్యంగా సినిమా శరవేగంగా షూటింగ్ పూర్తి చేసుకుంటోంది.




# పెద్ది బుచ్చిబాబుకు గురువు సలహాలు


### సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్‌పై సుక్కు దృష్టి

ఎంత పెద్ద సినిమా నిర్మించినా ప్రేక్షకులను అలరించాలన్నదే పట్టుదల. ఏ గురువు అయినా తన శిష్యుడు ఎదగాలనే చూస్తాడు. అలాంటి గురువుల్లో సుకుమార్ మొట్ట మొదట వరుసలో ఉంటాడు. ఇప్పటివరకు ఇండస్ట్రీలో సుకుమార్ శిష్యులే ఎక్కువమంది ఉన్నారు. సుకుమార్ సైతం వారంతా ఎదగాలని కోరుకుంటారు. ఇప్పుడు పెద్ది విషయంలో కూడా అదే చేస్తున్నాడు. డైరెక్టర్ సుకుమార్ వద్ద అసోసియేట్ గా పనిచేసిన బుచ్చి బాబు సానా ఉప్పెన సినిమాతో దర్శకునిగా పరిచయం అయ్యారు. ఆ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ తో కలసి సుకుమార్ రైటింగ్స్ కూడా తెరకెక్కించింది. ఆ చిత్రం ఘనవిజయం సాధించింది. ప్రస్తుతం అదే బుచ్చిబాబు సానా డైరెక్షన్ లోనే రామ్ చరణ్ హీరోగా పెద్ది తెరకెక్కుతోంది. ఈ సినిమాతోనూ సుకుమార్ కు సంబంధం ఉంది. మైత్రీ మూవీమేకర్స్ తో కలసి పెద్ది చిత్రాన్ని సుకుమార్ పంపిణీ చేయనున్నారు. ఈ నేపథ్యంలో పెద్ది కోసం సుక్కు ఎంతో శ్రద్ధ వహిస్తున్నారని సమాచారం. పెద్ది పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ను కూడా సుకుమార్ దగ్గరుండి చూసుకుంటూ ఉండడం విశేషంగా మారింది. సుకుమార్ తన శిష్యుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న పెద్ది సినిమాకు సూచనలు, సలహాలు ఇవ్వడంతో పాటు పోస్ట్ ప్రొడక్షన్ లోనూ పాలుపంచుకోవడం విశేషంగా మారింది. బుచ్చిబాబు తొలి సినిమా ఉప్పెన కు నిర్మాణ భాగస్వామిగానే ఉన్న సుకుమార్ ఈ సారి పెద్ది కి మేకింగ్ లోనూ చేయిపెట్టడానికి కారణం ఉంది. ఎందుకంటే ఈ సినిమాలో రామ్ చరణ్ హీరో... పైగా పెద్ది సినిమా వచ్చే యేడాది రామ్ చరణ్ బర్త్ డే కానుకగా మార్చి 27న రానుంది. చెర్రీ బర్త్ డేకు వస్తోన్న పెద్ది ఫ్యాన్స్ ను విశేషంగా ఆకట్టుకోవాలనే ఉద్దేశంతోనే సుకుమార్ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ లోనూ పాలుపంచుకుంటున్నారని యూనిట్ మాట. పెద్ది సినిమాకు ఎ.ఆర్.రహమాన్ సంగీతం సమకూరుస్తున్నారు. వృద్ధి సినిమాస్' బ్యానర్ పై 'పెద్ది' చిత్రాన్ని వెంకట సతీశ్ కిలారు, ఇషాన్ సక్సేనా నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ నాయికగా నటిస్తోన్న ఈ మూవీపై ఫ్యాన్స్ లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అందువల్ల డైరెక్టర్ గా బుచ్చిబాబు సానాకు పెద్ది మంచి పేరు తీసుకు రావాలనే సుకుమార్ ఆశించి మరీ ఈ సినిమా మేకింగ్ లో ఇన్వాల్వ్ అయినట్టు సమాచారం..

# మాస్ జాతరకు తిరుగులేదు

### నటుడు రాజేంద్రప్రాసత్ వ్యాఖ్యలు వైరల్


రవితేజ నటించిన మాస్ జాతర సినిమాలో నటుడు రాజేంద్ర ప్రసాద్ కీలక పాత్ర పోషించారు. అయితే ఆ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ కార్యక్రమంలో సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ తాజా వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. రవితేజ హీరోగా నటిస్తున్న 'మాస్ జాతర' సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఇటీవలి కాలంలో అన్ని మసాలాలు సరిగ్గా కలిసిన మాస్ సినిమా రాలేదు. ఆ లోటును తీర్చేది ఈ మాస్ జాతర అని విశ్వాసంగా తెలిపారు. అంతేకాకుండా, ప్రేక్షకులు థియేటర్‌లో ఈ సినిమాను చూస్తే ఖచ్చితంగా ఆనందంతో తేలిపోతారని అన్నారు. తన మాటలతో అందరినీ ఆశ్చర్యపరుస్తూ, ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోకపోతే నేను సినిమాల నుంచి తప్పుకుంటాను అని రాజేంద్ర ప్రసాద్ ఘాటుగా వ్యాఖ్యానించారు. తన కెరీర్‌లో ఎందరో తారలతో కలిసి పనిచేసినప్పటికీ, రవితేజతో ఇదే తన మొదటి కాంబినేషన్ అని చెప్పారు. రవితేజతో కలిసి పనిచేయడం ప్రత్యేక అనుభూతిగా ఉంది. మాస్ జాతర అనే అద్భుతమైన సినిమాను చేయడానికి ఇంత సమయం పట్టింది. దర్శకుడు భాను అద్భుతంగా తెరకెక్కించారు. నా పాత్ర గురించి ఇప్పుడే చెబితే థ్రిల్ పోతుంది , థియేటర్‌లో చూసి ఆనందించండని అన్నారు.




# సినిమాల్లోకి స్టార్ వారసురాలు

### ఎంట్రీ ఇస్తున్న మహేశ్ బాబు మేనకోడలు జాన్వీ

సినిమాల్లోకి మరో స్టార్ వారసురాలు ఎంట్రీకి రంగం సిద్ధమైంది. సూపర్ స్టార్ కృష్ణ కుటుంబం నుంచి తొలిసారి హీరోయిన్ రంగ ప్రవేశం చేస్తుంది. సూపర్ స్టార్ మహేశ్ బాబు సోదరి , నిర్మాత మంజుల కూతురు జాన్వీ స్వరూప్ కథానాయికగా తెరపైకి రానున్నట్లు వార్తలు వైరల్ అవుతూ సినీ వర్గాల్లో పెద్ద చర్చగా మారింది. 2010లో సందీప్ కిషన్ హీరోగా మంజుల దర్వకత్వంలో వచ్చిన మనసుకు నచ్చింది సినిమాతో 10 ఏండ్ల వయసులోనే బాలనటిగా మంచి గుర్తింపు సంపాదించుకున్న జాన్వీ ఆపై తన కెరీర్‌పై దృష్టి పెట్టి ఉన్నత చదువులు పూర్తి చేసి డ్యాన్స్ ఇత్యాది అన్ని రంగాల్లో తర్ఫీదు తీసుకుని మల్టీ టాలెంటెడ్ అని అనిపించుకుంది. అయితే.. సినిమాలలో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లుగా తాజాగా చేసిన గ్లామర్ ఫొటో షూట్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. జాన్వీ గతంలో మనకు కనిపించిన దానికి విరుద్ధంగా పూర్తిగా ఔట్ అండ్ ఔట్ స్టైల్, లుక్ మార్చి సరికొత్తగా ట్రెండింగ్ వేర్‌లో వివిధ డ్రెస్సింగ్లతో దర్శణమిచ్చి కృష్ణ, మహేశ్ బాబు అభిమానులను, నెటిజన్లను ఒకింత ఆశ్యర్యానికి గురి చేసింది. మరోవైపు కృష్ణ కుమారుడు దివంగత రమేశ్ బాబు వారసులు జమకృష్ణ, సైతం హీరో హీరోయున్లుగా వేర్వేరు చిత్రాలతో ఎంట్రీ ఇస్తున్న సమాచారం తెలిసిందే. ఇది ఇలా ఉండగానే ఇప్పుడు జాన్వీ కూడా సిద్ధమవుతుండడంతో కృష్ణ, మహేశ్ అభిమానుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.



HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017, HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM